www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
ఆదివారం
12-04-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 111
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

## రెండేళ్లుగా న్యాయం కోసం ఎదురుచూపులు

- కలెక్టర్ గడప వద్దే ఆగిన ఫైలు.. ప్రసవంలో తల్లి, బిడ్డ మృతి కేసు!
- వైద్యుల నిర్లక్ష్యంతో తల్లి, బిడ్డ మరణించినట్లు నివేదిక ఇచ్చినా చర్యలు శూన్యం
- కొత్త కలెక్టర్ ప్రతిమ సింగ్ పైనే ఆశలు

3






# ఆక్రమ నిర్మాణాలపై హైడ్రా పంజా!

### అమీన్‌పూర్ ఐలాపూర్‌లో బుల్డోజర్ దాడి

- రెండువేల మంది సిబ్బందితో హంగామా
- స్టే ఆర్డర్‌ను లెక్కచేయని అక్రమార్కులు
- గెస్ట్ హౌజ్‌తో పాటు ఆరంతస్థుల భవనం కూల్చివేత
- కబ్జాకు గురైన 1263 ఎకరాల ప్రభుత్వ భూమి
- రూ.15వేల కోట్ల విలువైన 860 ఎకరాలపై హైడ్రా ఫోకస్
- అక్రమార్కుల గుండెల్లో రైళ్లు
- హైడ్రా చర్యలకు ప్రజల మద్దతు
- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాలనీవాసులు



అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపింది...శనివారం తెల్లవారు జామునుంచి సుమారు రెండువేల మంది హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బందితో చుట్టుముట్టి అక్రమ కట్టడాలను నేలమట్టం చేశారు. అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని ఐలాపూర్ గ్రామ సమీపంలోని సర్వే నంబర్లు 171, 172, 173, 174, 212, 213లో కోర్టు స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ నిర్మాణాలు చేపట్టిన భూ కబ్జాదారుడి గెస్ట్ హౌస్ (సుమారు రెండు ఎకరాలు), అలాగే అతని సోదరుడు నిర్మించిన ఆరు అంతస్తుల భవనాన్ని శనివారం తెల్లవారుజాము నుంచి రెవిన్యూ, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. ఐలాపూర్ విలేజ్‌లో సుమారుగా 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో ఇప్పటికే చాలా నివాసాలు నిర్మాణం కావడంతో, వాటి జోలికి వెళ్లకుండా మిగిలి ఉన్న సుమారు 860 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని హైడ్రా అధికారులు వెల్లడించారు. - అమీన్‌పూర్, (సిరి న్యూస్)

4



## ఓపెన్ బార్లపై అబ్కారి శాఖ డబుల్ స్టాండ్?

### "ఆపలేము.. చెప్పి చూస్తాం" – సీఐ వ్యాఖ్యలపై చర్చ

- నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ మద్యం సేవన ఏర్పాట్లు
- తొలగించకపోతే కేసులు, లైసెన్సుల రద్దు హెచ్చరిక
- "వాళ్లను ఆపలేము" అన్న సీఐ వ్యాఖ్యలపై విమర్శలు

2




రామచంద్రపురం, ఏప్రిల్ 11 (సిరిన్యూస్): "వాళ్లను పూర్తిగా ఆపలేము.. అయినా చెప్పి చూస్తాం.. స్క్రీన్‌లు ఆఫ్ చేయించాం.. మా డ్యూటీ అంతే.. వాళ్లకు పర్మిషన్ ఉంది.. ఎక్కడైనా తాగచ్చు" అని ఎక్సైజ్ శాఖ సీఐ పరమేశ్వర్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. రామచంద్రపురం పరిధిలో వైన్స్ షాపుల వద్ద అక్రమంగా నడుస్తున్న ఓపెన్ బార్‌లపై స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## శభాష్ పోలీస్!



### కఠినత్వమే కాదు.. కరుణలోనూ ముందంజ

- పోయిన బంగారాన్ని వెతికి తెచ్చిన సంగారెడ్డి పోలీసులు
- బియ్యం సంచిలో 20 తులాల బంగారం
- మరచిపోయి పొరపాటున అమ్మేసిన ఇల్లాలు
- సీసీ కెమెరాల సాయంతో గోల్డ్ రికవరీ
- పోలీసుల చాకచక్యం.. బాధితుల కళ్లలో ఆనందం
- మానవతా దృక్పథంతో పనిచేసి.. సామాన్యుడి సొత్తును కాపాడిన వైనం
- సంగారెడ్డి పోలీసులకు ప్రశంసల వెల్లువ

2

సంగారెడ్డి, ఏప్రిల్ 11 (సిరిన్యూస్): సామాన్యంగా ఇంట్లో దొంగతనం జరిగితేనే సొత్తు దొరకడం కష్టం. అలాంటిది, స్వయంగా మనమే వేరే వారికి అమ్మేసిన వస్తువులో బంగారం ఉంటే.. అది తిరిగి వస్తుందని ఆశించడం అసాధ్యం. కానీ, సంగారెడ్డి రూరల్ పోలీసులు మాత్రం అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించారు. బియ్యం సంచితో పాటు రైస్ మిల్లుకు వెళ్ళిపోయిన 20 తులాల బంగారాన్ని కేవలం రెండు రోజుల్లోనే వెతికి పట్టుకుని బాధితులకు అప్పగించి శభాష్ అనిపించుకున్నారు.

# శెభాష్.. పోలీస్!

## కఠినత్వమే కాదు.. కరుణలోనూ ముందుంజ

- పోయిన బంగారాన్ని వెతికి తెచ్చిన సంగారెడ్డి పోలీసులు
- బియ్యం సంచిలో 20 తులాల బంగారం
- మరచిపోయి పొరపాటున అమ్మేసిన ఇల్లాలు
- సీసీ కెమెరాల సాయంతో గోల్డ్ రికవరీ
- పోలీసుల చాకచక్యం.. బాధితుల కళ్లలో ఆనందం
- మానవతా దృక్పథంతో పనిచేసి.. సామాన్యుడి సొత్తును కాపాడిన వైనం
- సంగారెడ్డి పోలీసులకు ప్రశంసల వెల్లువ

**సంగారెడ్డి, ఏప్రిల్ 11 (సిరిన్యూస్): సామాన్యంగా ఇంట్లో దొంగతనం జరిగితేనే సొత్తు దొరకడం కష్టం. అలాంటిది, స్వయంగా మనమే వేరే వారికి అమ్మేసిన వస్తువులో బంగారం ఉంటే.. అది తిరిగి వస్తుందని ఆశించడం అసాధ్యం. కానీ, సంగారెడ్డి రూరల్ పోలీసులు మాత్రం అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించారు. బియ్యం సంచితో పాటు రైస్ మిల్లుకు వెళ్ళిపోయిన 20 తులాల బంగారాన్ని కేవలం రెండు రోజుల్లోనే వెతికి పట్టుకుని బాధితులకు అప్పగించి శభాష్ అనిపించుకున్నారు.**

### బియ్యం సంచిలో బంగారం.. అమ్మేసిన ఇల్లాలు..

సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లి ప్రాంతానికి చెందిన మల్లయ్య అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి రెండు రోజుల క్రితం తిరుపతి వేంకటేశ్వర స్వామి దర్శనాని కి వెళ్లారు. వెళ్లే ముందు ఇంట్లో ఉన్న 20 తులాల బంగారాన్ని భద్రంగా దాచాలనే ఉద్దేశంతో, దొంగల కంట పడకుండా ఉండాలని మల్లయ్య భార్య ఆ బంగారాన్ని ఇంట్లోని ఒక బియ్యం సంచిలో దాచిపెట్టింది. తీరా తిరుపతి వెళ్లి వచ్చిన తర్వాత అసలు ట్విస్ట్ మొదలైంది. బియ్యం సంచిలో బంగారం పెట్టిన విషయం మల్లయ్య భార్య పూర్తిగా మరచిపోయింది. ఇదే సమయంలో ఇంటి వద్దకు బియ్యం కొనే వ్యక్తులు రావడంతో, నిల్వ ఉన్న ఆ బియ్యం సంచిని వారికి అమ్మేసింది. కొద్దిసేపటి తర్వాత బంగారం గుర్తుకు వచ్చి సంచిలో చూడగా, అప్పటికే బియ్యంతో పాటు బంగారం కూడా చేతులు మారిపోయింది. లక్షల విలువైన బంగారం పోవడంతో ఆ కుటుంబం లబోదిబోమంది.

### రంగంలోకి దిగిన రూరల్ పోలీసులు...

బాధితుడు మల్లయ్య వెంటనే సంగారెడ్డి జిల్లా బార్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



సాధారణంగా ఇలాంటి కేసుల్లో ఆచూకీ లభించడం కష్టమని అందరూ భావించారు. కానీ, స్థానిక సీఐ క్రాంతి కుమార్, ఎస్సై మధుసూదన్ రెడ్డి ఈ కేసును సవాలుగా తీసుకున్నారు. కేవలం కఠినమైన పోలీసులు అనే ముద్రను పక్కన పెట్టి, ఒక సామాన్య కుటుంబానికి జరిగిన నష్టాన్ని తమ సొంత నష్టంగా భావించి మానవతా దృక్పథంతో దర్యాప్తు ప్రారంభించారు.

### సీసీ కెమెరాల ద్వారా గుట్టు రట్టు...

పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి, బాధితుల ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. బియ్యం కొన్న వ్యక్తిని గుర్తించి, అతడు ఆ బియ్యాన్ని ఎక్కడ విక్రయించాడో ఆరా తీశారు. సదరు వ్యక్తి ఆ బియ్యం సంచిని పిట్లం లోని ఒక రైస్ మిల్లు యజమానికి అమ్మినట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు, రైస్ మిల్లు యజమానితో మాట్లాడి బియ్యం సంచిని వెలికితీశారు. వారు అనుకున్నట్లుగానే అందులో 20 తులాల బంగారం భద్రంగా ఉండటంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

### పోలీసులకు ఘన సన్మానం.. వెల్లువెత్తిన ప్రశంసలు..

కేవలం రెండు రోజుల్లోనే సుమారు 20 తులాల బంగారాన్ని వెతికి పట్టుకుని బాధితులకు అప్పగించడంతో మల్లయ్య కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేవు. తమ పోగొట్టుకున్న సొత్తును తిరిగి తెచ్చినందుకు కృతజ్ఞతగా బాధితుడు సీఐ క్రాంతి కుమార్, ఎస్సై మధుసూదన్ రెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కష్టకాలంలో బాధితులకు అండగా నిలిచి, సాంకేతిక పరిజ్ఞానంతో నిధిని వెలికి తీసిన పోలీసులపై ఇప్పుడు జిల్లావ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది. 'పోలీసులు అంటే కేవలం లాఠీ పట్టుకునేవారే కాదు, ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలు కూడా' అని స్థానికులు కొనియాడుతున్నారు.

# ఓపెన్ బార్లపై ఆబ్కారి శాఖ డబుల్ స్టాండ్?

## "ఆపలేము... చెప్పి చూస్తాం" – సీఐ వ్యాఖ్యలపై చర్చ

- నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ మద్యం సేవన ఏర్పాట్లు
- తొలగించకపోతే కేసులు, లైసెన్సుల రద్దు హెచ్చరిక
- "వాళ్లను ఆపలేము" అన్న సీఐ వ్యాఖ్యలపై విమర్శలు

**రామచంద్రపురం, ఏప్రిల్ 11 (సిరిన్యూస్):** "వాళ్లను పూర్తిగా ఆపలేము... అయినా చెప్పి చూస్తాం... స్క్రీన్‌లు ఆఫ్ చేయించాం... మా డ్యూటీ అంతే...వాళ్లకు పర్మిషన్ ఉంది...ఎక్కడైనా తాగచ్చు" అని ఎక్సైజ్ శాఖ సీఐ పరమేశ్వర్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. రామచంద్రపురం పరిధిలో వైన్స్ షాపుల వద్ద అక్రమంగా నడుస్తున్న ఓపెన్ బార్‌లపై స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రామచంద్రపురం పరిధిలో పలుచోట్ల వైన్స్ షాపుల వద్ద బహిరంగ ప్రదేశాల్లో కుర్చీలు, టేబుళ్లు ఏర్పాటు చేసి మద్యం సేవించేలా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. కొన్నిచోట్ల భారీ ఎల్ఈడి స్క్రీన్‌లు ఏర్పాటు చేసి ఓపెన్ బార్‌ల తరహాలో నిర్వహిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై సిరి దినపత్రికలో పతాక శీర్షికలో కథనం రావడంతో స్పందించిన ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్ ఇలాంటి ఏర్పాట్లు నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. వైన్స్ షాపుల యజమానులకు ఇప్పటికే మౌఖికంగా హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. స్క్రీన్‌లను తొలగించాలని సూచించినట్లు కూడా చెప్పారు. అయితే మరోవైపు "వాళ్లను పూర్తిగా ఆపలేము" అన్న వ్యాఖ్యలు చేయడం చర్చకు దారితీసింది. ఒకవైపు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని చెబుతూనే, మరోవైపు పూర్తిగా ఆపలేమని వ్యాఖ్యానించడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై ఆదేశాలను పాటించని వైన్స్ షాపులపై కేసులు నమోదు చేసి, అవసరమైతే లైసెన్సుల రద్దు వరకు చర్యలు తీసుకుంటామని ఆబ్కారి శాఖ అధికారులు హెచ్చరించారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఓపెన్ బార్‌ల వ్యవహారంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో అన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



- ఓపెన్ ప్లేస్‌లలో భారీ స్క్రీన్లు.. టేబుళ్ల ఏర్పాటు
- ఐపీఎల్ మ్యాచ్‌లను క్యాచ్ చేసుకొని దందా
- పర్మిట్ గదులకు మించి విస్తరణ
- కార్ల వద్దకే మద్యం సరఫరా
- అనుమతి లేని భవనాల్లో షాపులు

"పార్కింగ్" పేరుతో

ఓపెన్ బార్లు!

రామచంద్రపురంలో వైన్స్ మాఫియా బహిరంగ దందా

రామచంద్రపురం, ఏప్రిల్ 10 (సిరిన్యూస్): రామచంద్రపురం మండల పరిధిలో వైన్స్ షాపుల చుట్టూ జరుగుతున్న అక్రమాలు రోజురోజుకూ బహిరంగ రూపం దాల్చుతున్నాయి. "పార్కింగ్" పేరుతో చూపిస్తున్న ప్రదేశాలు పూర్తిస్థాయి ఓపెన్ బార్‌లుగా మారిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాహనాల్లో కూర్చొని మద్యం సేవించడం, కార్ల దగ్గరకే మద్యం సరఫరా చేయడం వంటి ఘటనలు నిత్యకృత్యంగా మారినట్లు చెబుతున్నారు

3








# రెండేళ్లుగా న్యాయం కోసం ఎదురుచూపులు

- కలెక్టర్ గడప వద్దే ఆగిన ఫైలు. ప్రసవంలో తల్లి, బిడ్డ మృతి కేసు!
- వైద్యుల నిర్లక్ష్యంతో తల్లి, బిడ్డ మరణించినట్లు నివేదిక ఇచ్చినా చర్యలు శూన్యం
- కొత్త కలెక్టర్ ప్రతిమ సింగ్ పైనే ఆశలు

*(డి.జి.శ్రీనివాస శర్మ )*

***రామాయంపేట, ఏప్రిల్ 11 (సిరి న్యూస్ )***

రామాయంపేట పట్టణంలో రెండేళ్ల క్రితం సంచలనం సృష్టించిన ప్రసవంలో దళిత మహిళ ఎస్తేర్, ఆమె బిడ్డ మరణం కేసులో బాధితులకు నేటికీ న్యాయం దక్కలేదు. వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం, పుట్టకముందే ఒక పసిగుడ్డు ప్రాణం గాల్లో కలిసిపోయినప్పటికీ, బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో, అధికార యంత్రాంగం తాత్సారం చేస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తమకు న్యాయం జరుగుతుందని రెండేళ్లుగా ఆ కుటుంబం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తోంది. గతంలో ఉన్న కలెక్టర్ దృష్టికి సంఘటనను తీసుకపోయినా, ఆస్పత్రి యాజమాన్యం పై ఇంతవరకు చర్యలు తీసుకున్న దాఖలాలు మాత్రం కనబడలేదు.

### విషాదం వెనుక ఉన్న అసలు కారణం

2024 మే 16న రామాయంపేట పట్టణానికి చెందిన ఎస్తేర్ అనే గర్భిణి ప్రసూతి కోసం స్థానిక సాయికృష్ణ హాస్పిటల్‌లో చేరారు. అయితే డెలివరీ చేసే సమయంలో వైద్యురాలు కృష్ణవేణి వ్యవహరించిన తీరు, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, అధిక మోతాదులో మందులు ఇవ్వడంతో తీవ్ర రక్తస్రావం జరిగి తల్లి, బిడ్డ ఇద్దరూ మరణించారు. సంతోషంతో ఇంటికి వెళ్లాల్సిన కుటుంబం, శవంగా బయటకు రావాల్సి వచ్చింది. ఈ ఘటన అప్పట్లో స్థానికంగా పెద్ద ఎత్తున నిరసనలకు దారితీసింది.

### నివేదికలో తేలిన వైద్యురాలి తప్పిదం

ఆనాడు పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించిన అప్పటి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు ఆదేశాల మేరకు, మరణాలపై జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి విచారణ బృందం రంగంలోకి దిగింది. అధికారులు ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించడంతో పాటు విచారణ ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డింగ్ చేశారు. ఈ విచారణలో సాయికృష్ణ హాస్పిటల్ వైద్యురాలు కృష్ణవేణి పొరపాటు వల్లే తల్లి, బిడ్డ మరణించారని విచారణ బృందం స్పష్టమైన ఆధారాలతో నిర్ధారించింది. ఈ మేరకు పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించింది.

### ఫైళ్లలోనే మగ్గుతున్న న్యాయం

వైద్యురాలి నిర్లక్ష్యం ఉన్నట్లు విచారణాధికారులే ధ్రువీకరించినప్పటికీ, నేటికీ ఆ ఆసుపత్రిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. గత రెండేళ్లుగా ఈ కేసు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే పెండింగ్‌లో ఉండటం బాధితులను మరింత కుంగదీస్తోంది. నివేదిక చేతిలో ఉన్నా అధికారులు చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనుకంజ వేస్తున్నారనే అనుమానాలు బాధితుల నుంచి వ్యక్తమవుతున్నాయి. సామాన్య పేద కుటుంబానికి చెందిన బాధితులకు న్యాయం చేయడంలో వ్యవస్థ విఫలమవుతోందని దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి.

### కొత్త కలెక్టర్ ప్రతిమ సింగ్ పైనే ఆశలు

ప్రస్తుతం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రతిమ సింగ్  ఈ పాత కేసును మరోసారి వెలికి తీసి, బాధితులకు న్యాయం చేస్తారని బాధిత కుటుంబ సభ్యులు ఆశిస్తున్నారు.  ఒక మహిళగా, జిల్లా అధికారిగా ఆమె ఈ ఘటనపై మానవీయ కోణంలో స్పందించి, విచారణ నివేదిక ప్రకారం బాధ్యులైన వైద్యురాలు, ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రామాయంపేట ప్రజలు కోరుతున్నారు. కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్తేర్ కుటుంబానికి ఊరట కలిగిస్తారో లేదో వేచి చూడాలి.







## జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

### రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా

**రామాయంపేట, ఏప్రిల్ 11 (సిరి న్యూస్)** మహాత్మ జ్యోతిబాపూలే 200 వ జన్మదినం సందర్భంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో గల పూలే విగ్రహాలకు స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పోచమ్మల నవనీత గణేష్,7 వ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు,3వ వార్డు కౌన్సిలర్ రవి నాయక్,4వ వార్డు కౌన్సిలర్ బైరం స్వప్న కుమార్,9 వ వార్డు కౌన్సిలర్ దేవుని రంజిత్, 11వ వార్డ్ కౌన్సిలర్ దాకి శ్యామల స్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరాఫ్ యాదగిరి, దేమే యాదగిరి,చింతల యాదగిరి,చింతల స్వామి విప్లవ్ కుమార్, చిలుక విరాట్, సుధీర్ గౌడ్, నాగేంద్ర, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.








# ఆక్రమ నిర్మాణాలపై హైడ్రా పంజా!

## అమీన్‌పూర్ ఐలాపూర్‌లో బుల్డోజర్ దాడి

- రెండువేల మంది సిబ్బందితో హంగామా
- స్టే ఆర్డర్‌ను లెక్కచేయని అక్రమార్కులు
- గెస్ట్ హౌజ్‌తో పాటు ఆరంతస్థుల భవనం కూల్చివేత
- కబ్జాకు గురైన 1263 ఎకరాల ప్రభుత్వ భూమి
- రూ.15వేల కోట్ల విలువైన 860 ఎకరాలపై హైడ్రా ఫోకస్
- అక్రమార్కుల గుండెల్లో రైళ్లు
- హైడ్రా చర్యలకు ప్రజల మద్దతు
- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాలనీవాసులు

అమీన్‌పూర్, ఏప్రిల్ 11 (సిరి న్యూస్): అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపింది...శనివారం తెల్లవారు జామునుంచి సుమారు రెండువేల మంది హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బందితో చుట్టుముట్టి అక్రమ కట్టడాలను నేలమట్టం చేశారు. అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని ఐలాపూర్ గ్రామ సమీపంలోని సర్వే నంబర్లు 171, 172, 173, 174, 212, 213లో కోర్టు స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ నిర్మాణాలు చేపట్టిన భూ కబ్జాదారుడి గెస్ట్ హౌస్ (సుమారు రెండు ఎకరాలు), అలాగే అతని సోదరుడు నిర్మించిన ఆరు అంతస్తుల భవనాన్ని శనివారం తెల్లవా రుజాము నుంచి రెవిన్యూ, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. ఐలాపూర్ విలేజ్‌లో సుమారుగా 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో ఇప్పటికే చాలా నివాసాలు నిర్మాణం కావడంతో, వాటి జోలికి వెళ్లకుండా మిగిలి ఉన్న సుమారు 860 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడడమే లక్ష్యంగా చర్యలు కొనసా గుతున్నాయని హైడ్రా అధికారులు వెల్లడించారు.



### ఆక్రమణల కొనసాగింపు..

ఐలాపూర్ ప్రాంతం మొదట పంచాయతీగా ప్రారంభమై, తరువాత మున్సిపాలిటీగా, అనంతరం జీహెచ్ఎంసీలో విలీనం అయినప్పటికీ అక్రమణలు కొనసాగుతూనే ఉన్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు కళ్ల ముందే జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పటికీ స్పందన లేకపోవడంతో అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం ఉందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పర్యవేక్షణలో లోపం స్పష్టంగా కనిపిస్తోందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### హైడ్రాకు ప్రజలనుంచి మద్దతు..

సుమారు రూ.15 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు రక్షించినట్లు తెలిపారు. భారీ స్థాయిలో అక్రమ కబ్జాలను గుర్తించి చర్యలు చేప ట్టామని, ప్రత్యేక డ్రైవ్ ద్వారా మిగిలిన భూమిని కాపా డడమే ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. హైడ్రా చర్యలకు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తోంది. ఆనంద్ నగర్ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కబ్జాలు జరగకుండా కఠిన పర్యవేక్షణ కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.





### అనుమతులు ఎలా?

ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలకు అనుమతులు ఎలా వచ్చాయన్న అంశంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత శాఖల అనుమతుల ప్రక్రియపై ప్రశ్నల వెల్లువ కొన సాగుతోంది. అక్రమ నిర్మాణాలకు అధికారుల మౌనమే కారణమా అన్న చర్చ కూడా జరుగుతోంది. పర్మిషన్లు ఇచ్చిన అధికారులపై విచారణ జరపాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. నిర్లక్ష్యం లేదా అవినీతి నిరూపితమైతే బాధ్యులపై సస్పెన్షన్ సహా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు వెలువడుతున్నాయి.





తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
12-04-2026
ఆదివారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 71
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–



## బీడీ కార్మికులకు పెరిగిన జీతభత్యాలను వెంటనే అమలు చేయాలి..

- లేకుంటే సెంటర్ల ముందు ఆందోళన చేపడతాం.

5

### జమిలి ఎన్నికలకు కేంద్రం సిద్ధం!

## దేశంలో జమిలి నగారా?

2027–28లో ఎన్నికల నిర్వహణకు కేంద్రం కసరత్తు!
రాజ్యాంగ సవరణలు, న్యాయ నిపుణులతో చర్చలు పూర్తి..
ఒకే దేశం ఒకే ఎన్నిక దిశగా అడుగులు



3

## తృణమూల్‌కు ఓటమి భయం

- అందుకు బీజేపీపై దాడులు
- బెంగాల్ సభలో ప్రధాని మోదీ

3





## హర్మూజ్ దాటిన మరో భారతీయ నౌక

కాల్పుల విరమణ తరవాత ఇదే తొలి ప్రయాణం

3



# పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకం

సామాజిక మార్పునకు కేంద్రంపై ఒత్తిడి
పూలే జయంతి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే: సామాజిక మార్పునకు దక్షిణాది రాష్ట్రాలు కేంద్రంపై ఒత్తిడి చేస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. రవీంద్ర భారతిలో శనివారం జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే 200 జయంతి కార్యక్రమంలో

మిగతా 2వ పేజీలో..

### అమీన్‌పూర్‌లో

# హైడ్రా భారీ ఆపరేషన్

- 861 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- రూ.15 వేల కోట్ల భూమికి రక్షణ

2







## మహిళా విద్యకు ఆద్యులు పూలే దంపతులు

- ఓబీసీల, మహిళాభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయం
- జ్యోతిరావు పూలేకు నివాళులర్పించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

3

## రేవంత్ చరిత్రహీనుడిగా మిగిలిపోతాడు

- ఏఐ ఫొటోలతో ఫ్యూచర్ సిటీ అని మభ్యపెడుతున్నారు
- ఫోర్త్ సిటీ అంటూ తన వారికి భూములు కట్టబెట్టే కుట్ర
- మరో 50 ఏళ్ల దాకా కాంగ్రెస్ అధికారంలోకి రాదు
- నిషేధిత భూముల జాబితాతో బ్లాక్ మెయిల్
- సర్కారుపై బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్ ఫైర్

2





3

### 20న మోతెలో కేసీఆర్

## భారీ బహిరంగ సభ

సభాస్థలిని పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

### పంట కొనుగోళ్లలో

## తీవ్ర నిర్లక్ష్యం



3

సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు



3

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

అధికారికంగా ప్రకటించిన బోర్డు

### కార్యకర్తలే

## పార్టీ బలం

- కాంగ్రెస్ పార్టీ శాశ్వతం, ప్రభుత్వాలు వస్తాయి పోతాయి
- ప్రజలే అధికారానికి కారణం
- కాళేశ్వరం.. అవినీతికి నిదర్శనం
- టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

2





### బీసీల అభ్యున్నతికి

## కట్టుబడి ఉన్నాం

- పూలే ఆశయ సాధనలో ప్రతివారూ భాగస్వాములు కావాలి
- జయంతి కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

2

### జీసీసీల గమ్యస్థానంగా

## హైదరాబాద్

- మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే: ప్రపంచంలోని దిగ్గజ ఫైనాన్స్ సంస్థలన్నీ తమ గ్లోబల్ సామర్థ్య కేంద్రాల (జీసీసీల) ఏర్పాటుకు హైదరాబాద్ నగరాన్ని గమ్యస్థానంగా ఎంచుకున్నాయని ఐటి,

మిగతా 3వ పేజీలో..



## చనిపోయిన కానిస్టేబుళ్ల వివరాలతో జీతాలు డ్రా

- కరీంనగర్‌లో రూ. 1.40 కోట్ల స్కామ్
- మరణించిన పోలీస్ శాఖ ఉద్యోగుల వివరాలతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం
- ఆరుగురు నిందితులపై క్రిమినల్ కేసులు

2



2

## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది

- మహిళా బిల్లు ఆమోదంతో రాజకీయ అధికారం
- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

# కార్యకర్తలే పార్టీ బలం

- కాంగ్రెస్ పార్టీ శాశ్వతం
- ప్రభుత్వాలు వస్తాయి పోతాయి
- ప్రజలే అధికారానికి కారణం
- కాళేశ్వరం.. అవినీతికి నిదర్శనం
- టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**ములుగు, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే:**

ఎనిమిది లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రం దెబ్బతిన్నది టిపి సిసి మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షు కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశానికి టీ డు అశోక్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందుగా స్థానిక ఘట్టమ్మ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఘట్టమ్మ దేవాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు ములుగు జిల్లా కేంద్రానికి చేరుకోగా అక్కడ నాయకులు మహేష్ కుమార్ గౌడ్ కు గజమాలతో ఘన సన్మానం చేశారు. అదే ఉత్సాహంతో ర్యాలీ కొనసాగుతూ లీలా గార్డెన్ వరకు చేరుకుని సమావేశ ప్రాంగణానికి చేరుకుంది. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించిన ఆయన రాష్ట్ర మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్తో కలిసి పాల్గొని డీసీసీ కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ శక్తిని చాటిచెప్పారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు వస్తాయి పోతాయ్ కానీ కాంగ్రెస్ పార్టీ శాశ్వతమని, కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని స్పష్టం చేశారు. సమ్మక్క సారక్క జాతర అభివృద్ధికి రూ.200 కోట్లకు పైగా నిధులు కేటాయించి పనులు కొనసాగుతున్నాయని, గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చినట్లు వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ కేసీఆర్ ఎనిమిది లక్షల కోట్ల అప్పులు చేసి ఫామ్ హౌస్ కు పరిమిత మయ్యారని, కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడం అవినీతి పాలనకు నిదర్శనమని ఆరోపించారు. మామ అల్లుడు అవినీతి వల్లే ఆ ప్రాజెక్టుకు ఈ గతి వచ్చిందని, కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు. దొడ్డు బియ్యం పేరుతో ప్రజల డబ్బులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. బీజేపీపై కూడా విమర్శలు చేస్తూ 12 ఏళ్ల పాలనలో తెలంగాణకు ఎలాంటి లాభం చేకూరలేదని, లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను అంబానీ, అదానీలకు కట్టబెట్టారని అన్నారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేసే పార్టీగా బీజేపీ ఉందని, రాష్ట్రంలో ఆ పార్టీకి స్థానం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కుల సర్వే నిర్వహించి దేశానికి ఆదర్శంగా నిలిచిందని, మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు పెద్దఎత్తున అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. మంత్రి సీతక్కపై ప్రస్తావిస్తూ ఒకప్పుడు తుపాకీతో పోరాడిన ఆమె ఇప్పుడు మంత్రిగా ప్రజలకు సేవ చేస్తోందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ 100కు పైగా సీట్లు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొంటూ నూతన బాధ్యతలు స్వీకరించిన నాయకులకు అభినందనలు తెలిపారు. జై హింద్, జై కాంగ్రెస్ అంటూ ప్రసంగాన్ని ముగించారు.

# పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకం

**మొదటిపేజీ తరువాయి**

ఆయన ప్రసంగించారు. తొలుత పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. దక్షిణాది గొంతు నొక్కాలని చూస్తున్న ఈ రాజకీయ కుట్రలను బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు ఏకమై తిప్పికొట్టాలన్నారు. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించాలనే పట్టుదలతో ఢిల్లీ వేదికగా ధర్నా కూడా చేశామని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం మన చట్టాన్ని ఆమోదించకుండా కాలయాపన చేస్తోందన్నారు. తెలంగాణ గడ్డపై సామాజిక న్యాయమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సీఎం రేవంత్ నాయకత్వంలో, సామాజిక స్పృహతో కూడిన పాలనను అందిస్తున్నామన్నారు. పూలే ఆశయాలను ఊపిరిగా తీసుకుని కుల వివక్ష లేని సమాజం కోసం తాము అడుగులు వేస్తున్నామన్నారు. ఆనాడు ఆయనలాంటి మహనీయులే వివక్షకు గురైనా భవిష్యత్ తరాల కోసం వారు వేసిన పునాదులే మార్గదర్శకాలని భట్టి చెప్పారు.


**సబ్బండ వర్గాల అభ్యున్నతే మా సంకల్పం : మంత్రి శ్రీధర్‌బాబు**

ఒక గొప్ప మేధావి ఆలోచనలు నిత్యం సమాజాన్ని ప్రభావితం చేస్తూనే ఉంటాయని, అలాంటి ఒక నిరంతర చైతన్యం అక్షరమే ఆయుధంగా సామాజిక సమానత్వమే లక్ష్యంగా పోరాడిన తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కొనియాడారు. వ్యవస్థలో పైకి కనిపించే మార్పు కంటే మనుషుల ఆలోచనా తీరు మారడమే నిజమైన సామాజిక విప్లవం అని నమ్మి ఆ దిశగా చివరి శ్వాస వరకు కృషి చేసిన ఆ మహనీయుని సేవలను స్మరించుకున్నారు. ఆయన జయంతి సందర్భంగా చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. పూలే వెలిగించిన ఆ చైతన్య దీపాన్ని కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం స్ఫూర్తిగా తీసుకుని ఆయన చూపిన బాటలో ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు విద్య, ఆర్థిక సాధికారతను అందిస్తూ ఆలోచనల్లోనూ, అవకాశాల్లోనూ సమానత్వం తీసుకొచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఆ మహనీయుని ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తునానన్నారు.

# ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది

- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

**హైదరాబాద్, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే:**



పార్లమెంట్‌లో నారీ శక్తి వందనం బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 16వ తేదీన ప్రవేశపెట్టనున్నారని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఈ బిల్లు కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆమె శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ బిల్లు అమలైతే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దక్కుతుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం ఈనెల 16, 17, 18 తేదీల్లో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు పెట్టారని వెల్లడించారు. కాంగ్రెస్ సహా అనేక పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. గతంలో చాలామంది ఈ బిల్లు తేవాలని చూశారని, మోదీ ఈ బిల్లును సుసాధ్యం చేయనున్నారని చెప్పారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తోందని ఉద్ఘాటించారు. చట్టసభల్లో కూడా మహిళలు ఉంటే ఆయా ప్రాంతాలు, రాష్ట్రాల్లో వారికి ఇచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి ఎంతో దూరం లేదని, కానీ మహిళా శక్తికి రాజకీయ శక్తి తోడైతే వికసిత్ భారత్ లక్ష్యానికి సులువుగా చేరుకోవచ్చని వివరించారు. ఈ బిల్లుకు ఆమోదం తెలిపితే క్రెడిట్ బీజేపీకి ఎక్కడ పోతుందోనని ఆలోచించకుండా పార్టీలకతీతంగా అందరూ మద్దతు తెలపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. చట్టానికి ఆమోదం తెలిపితే కొత్త శకానికి నాంది పలకనుందని వ్యాఖ్యానించారు. ఈ బిల్లు అమలైతే స్థానాలు పెరుగుతాయని, డీ లిమిటేషన్ కూడా పూర్తయితే తెలంగాణ నుంచి 9 మంది మహిళలు పార్లమెంట్‌లో అడుగుపెడతారని తెలిపారు. తెలంగాణలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 180 వరకు పెరుగుతాయని, అంటే 60 మంది మహిళలు అసెంబ్లీలో ఉంటారని వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు కూడా మంచి అవకాశాలు రానున్నాయని వివరించారు. ఇది తాత్కాలికం కాదని.. మూడు టర్మ్‌ల వరకు ఈ రిజర్వేషన్లు కొనసాగుతాయని వెల్లడించారు.

# రేవంత్ చరిత్రహీనుడిగా మిగిలిపోతాడు

- ఏఐ ఫొటోలతో ఫ్యూచర్ సిటీ అని మభ్యపెడుతున్నారు
- ఫోర్త్ సిటీ అంటూ తన వారికి భూములు కట్టబెట్టే కుట్ర
- మరో 50 ఏళ్ల దాకా కాంగ్రెస్ అధికారంలోకి రాదు
- నిషేధిత భూముల జాబితాతో బ్లాక్ మెయిల్
- సర్కారుపై బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్ ఫైర్

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే :**



కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాల, అన్యాయాల ఫలితంగా మరో 50 సంవత్సరాల దాకా ఆ పార్టీ తిరిగి అధికారంలోకి రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోస్యం చెప్పారు. ఫ్యూచర్ లేని రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కడతానని ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఇబ్రహీంపట్నంలో శనివారం జరిగిన పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన చైర్‌పర్సన్, కౌన్సిలర్లను, సర్పంచ్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్, మంత్రి పొంగులేటిలపై విరుచుకుపడ్డారు. ఏఐ చిత్రాలతో ఫ్యూచర్ సిటీ అని కొత్త కుట్రకి రేవంత్ రెడ్డి తెరలేపారన్నారు. ఫ్యూచర్ సిటీ తన కుటుంబ సభ్యుల, తన అనుచరుల భూమి కుంభకోణాల కోసమే అని కేటీఆర్ మండిపడ్డారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతాడని వ్యాఖ్యానించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఆ విషయం మర్చిపోయి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలు ఖచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం రెండు నెలల పాటు అన్యాయాలు, అక్రమాలు చేసిన తర్వాత ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ జెండా ఎగిరిందన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వాళ్లు గెలిచిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవులను తీసుకునేందుకు అనేక దురాగతాలకు పాల్పడిందని, చివరికి న్యాయం గెలిచిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే అరాచకాలను ఎదుర్కొని బలంగా నిలబడిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుమారుడు, పార్టీ యువ నాయకుడు ప్రశాంత్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఇక ఫార్మా సిటీ పేరుతో రేవంత్ భూముల దందా చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం సేకరించిన 14వేల ఎకరాల ఫార్మా సిటీ భూములను తిరిగి రైతన్నలకు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకుని ఇప్పుడు ఫోర్త్ సిటీ పేరుతో మోసం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఒకవైపు కోర్టులో ఫార్మా సిటీ ఉందని చెబుతూ బయటకు వచ్చి అవే భూముల్లో ఫోర్త్ సిటీ కడతామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నదన్నారు. ఆనాడు ఫార్మా సిటీ భూముల్లో అప్పటి సీఎల్పీ నాయకుడిగా ఉన్న భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా మిగిలిన మేధావులు పాదయాత్ర చేసి తమకు ఓటు వేస్తే మీ భూములు మీకు తిరిగి అప్పజెపుతాం' అని హామీ ఇచ్చారని, రెండున్నరేళ్ళ తర్వాత మరో 16 వేల ఎకరాల అదనపు భూమిని రైతుల నుంచి గుంజుకొని ఫోర్త్ సిటీని, భారత్ ఫ్యూచర్ సిటీని కడతానని నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఉన్న సిటీనే పట్టించుకునే తెలివి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కడతానని మాట్లాడుతున్నారన్నారు. గత ప్రభుత్వం కోహెడలో 178 ఎకరాల విస్తీర్ణంలో అతిపెద్ద పండ్ల మార్కెట్ కడతామని అంటే ఇప్పుడు రాచకొండ గుట్టలకో, రామోజీ ఫిలిం సిటీ అవతలకో పోవాలని ప్రభుత్వం చెబుతున్నదన్నారు. ఈ భూమి అమ్ముకునేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిషేధిత భూముల జాబితాను తగ్గించి భూమి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 16 లక్షలు ఉన్న నిషేధిత భూముల సంఖ్యను కోటి ఎకరాలకు పెంచి అందరినీ బ్లాక్ మెయిల్ చేస్తూ భూముల దందా చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఈ నిషేధిత జాబితాను అడ్డుపెట్టుకొని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతూ సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారన్నారు. ఇక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అవినీతి, అరాచకాల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా రేవంత్ రెడ్డి లాంటి అరాచక శక్తిని ఎదుర్కొని, అక్రమ కేసులను ఎదుర్కొని పార్టీతోనే నిలబడి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్న ప్రతి ఒక్క నాయకుడికి, మున్సిపల్ కౌన్సిలర్‌కు పేరుపేరునా ధన్యవాదాలు చెబుతున్నానని కేటీఆర్ తెలిపారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు లొంగి అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని, రానున్న తమ ప్రభుత్వంలో వారందరినీ గుర్తుంచుకొని మరీ తగిన విధంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల కోసం పని చేయాలని కేటీఆర్ సూచించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేష్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్‌వే**

ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని, రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు.. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వంలో రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని, తాను జగిత్యాలకు వెళితే అక్కడ కలిసిన ఓ రైతు సోదరుడు రేవంత్ మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టిండు.. రూ.27వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి రూ.20 వేల కోట్లు ఇచ్చి రుణ మాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుంటున్నడు.. మా పైసలు మాకే ఇచ్చి మీదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ రుణమాఫీ చేసినా అని చెప్పి అది కూడా ఊరిలో చారానామందికి చేసిండు అని చెప్పిండు.. అగో గట్లుంది పాలన అని ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి గద్దెనెక్కి ఈ రెండున్నరేళ్లలో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. మాటలతో మహిళలను మోసం చేసిండు. వృద్ధులను కూడా మోసం చేసిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే దిల్లీకి పోవుడు.. వచ్చుడు తప్ప చేసిందేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామన్నారు. అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు ఏడు సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, తాను కష్టపడి చాలామందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా భూములు సేకరించినమని చెప్పారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

# చనిపోయిన కానిస్టేబుళ్ల వివరాలతో జీతాలు డ్రా

- కరీంనగర్‌లో రూ. 1.40 కోట్ల స్కామ్
- మరణించిన పోలీస్ శాఖ ఉద్యోగుల వివరాలతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం
- ఆరుగురి నిందితులపై క్రిమినల్ కేసులు
- నిందితుల్లో ఇద్దరు పోలీస్ సిబ్బంది

**కరీంనగర్, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే:**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. పోలీస్ శాఖలో పనిచేసి మరణించిన ఉద్యోగుల వివరాలను అడ్డు పెట్టుకుని, నకిలీ అకౌంట్ల ద్వారా సుమారు రూ.1 కోటి 40 లక్షలు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలింది. ఈ అక్రమాలకు సంబంధించి ఏసీపీ టాస్క్ ఫోర్స్ వాసాల సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ Iటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ముఖ్య నిందితుడు హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్, అతనికి సహకరించిన రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వై.వి.ముని రామయ్య, నకిలీ ఖాతాల సృష్టించడంలో భాగస్వాములైన ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు కరీంనగర్ సీపీ గౌస్ ఆలం తెలిపారు. ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చినా, విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడినా శాఖాపరంగా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. పక్కాగా ప్లాన్ చేశారు : కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సంచలనం సృష్టించిన జీతాన కుంభకోణంలో ముగ్గురు ప్రైవేటు వ్యక్తులు లావుడియా రవి వాచ్ మెన్, చుక్కా గంగరాజు ప్రైవేటు డైలీ డ్రైవర్, శంకర్ నామతాబాద్ మటన్ షాప్ కీపర్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సీపీవో కార్యాలయంలోని పే సెక్షన్‌లో గతంలో పని చేసిన నీలం రామ్మోహన్ హెడ్ కానిస్టేబుల్, ఇప్పుడు చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన విధులో భాగంగా గతంలో మరణించిన ముగ్గురు పోలీస్ కానిస్టేబుళ్ల సి.హెచ్. రవీందర్, కె. గంగస్వామి, కె. రవి పేర్లతో ఎంప్లాయ్ ఐడీలను సేకరించాడు. నాలుగేళ్లుగా నకిలీ ఖాతాలో డబ్బు జమ : ఆ తర్వాత వీరి పేర్లకు బదులుగా ఆ ముగ్గురు ప్రైవేటు వ్యక్తుల పేర్లతో కరీంనగర్‌లోని భగత్ నగర్, బొమ్మకల్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బ్రాంచీలలో నకిలీ అకౌంట్లను సృష్టించాడు. దానికి సొంత ఈమెయిల్ ఐడీలు, ఫోన్ నంబర్లను లింక్ చేశారు. జూన్ 2022 నుంచి మార్చి 2026 వరకు వీరి ఖాతాల్లో ప్రతి నెలా నిబంధనలకు విరుద్ధంగా జమ అవుతూ వస్తుంది. ఇటీవల ఆడిటింగ్‌లో ఈ విషయం బయటపడింది. దర్యాప్తు జరిపిన అధికారులు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసు అధికారులు ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని, అక్రమాలకు పాల్పడి పట్టుబడితే వారిపై కఠినమైన క్రమశిక్షణ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. ప్రభుత్వ ఖజానాకు నష్టం చేసిన లేదా విధి నిర్వహణలో ఏవైనా అవకతవకలకు పాల్పడినా పోలీస్ శాఖలో ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ పారదర్శకంగా, జవాబుదారీతనంలో విధులు నిర్వహించాలని ఆదేశించారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్, ఇక్కడ పని చేసిన రిటైర్డ్ ఆఫీసర్ మని రామయ్య మిగతా ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులు మొత్తం ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. దీనిలో ముఖ్యంగా మరణించిన పోలీస్ కానిస్టేబుల్ ఐడీలను ఉపయోగించుకొని వాళ్లను రెగ్యూలర్ ఎంప్లెయిలా చూయించారు. ఐఎఫ్ఎమ్ ఐఎస్ పోర్టల్‌లో జూన్ 2022 నుంచి శాలరీ క్లైమ్ చేసుకున్నారు. ఒక్క అకౌంట్లో నుంచి రూ.53 లక్షలు, మరో అకౌంట్లో నుంచి రూ.39 లక్షల 79 వేలు మొత్తం రూ.1,40,18,338 శాలరీ క్లైమ్ చేయడం జరిగింది. ఈ శాలరీ ఏ అకౌంట్లో క్రెడిట్ అవుతోందని వెరీ ఫై చేశాము. ముగ్గురు ప్రైవేటు వ్యక్తుల అకౌంట్లోకి పోలీస్ శాలరీ ఎందుకు పోతుందని విచారణ చేశాం. వీరు ఈమెయిల్ ఐడీలు, మొబైల్ నంబర్‌ను ఆ అకౌంట్లను లింక్ చేసినట్లు తేలింది'' గౌస్ ఆలం, కరీంనగర్ సీపీ

# బీసీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

- జయంతి కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే :**

సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్థానిక శ్రీశ్రీ సర్కిల్ వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పూలే జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర పోషించారన్నారు. ఆ కాలంలో కుల, మత భేదాలు ఉన్న పరిస్థితుల్లో సామాజిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. మొదటగా తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి ఆమె ద్వారా బాలికల విద్యకు మార్గం సుగమం చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. కుల వివక్ష కారణంగా అనేక వర్గాల ప్రజలను దేవాలయాలు, పాఠశాలల్లోకి అనుమతించని పరిస్థితులను పూలే ధైర్యంగా ఎదిరించి సమాజంలో మార్పు తీసుకొచ్చారని తెలిపారు. వెనుకబడిన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందంటూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని శాస్త్రీయంగా నిరూపించి చిత్తశుద్ధితో ప్రయత్నించిన సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసని చెప్పారు.

# అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

- 861 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- రూ.15 వేల కోట్ల భూమికి రక్షణ

**హైదరాబాద్, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే :**

హైదరాబాద్ మహా నగర చరిత్రలో నిలిచిపోయే భారీ ఆపరేషన్‌ను ప్రభుత్వం శనివారం అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో నిర్వహించింది. రెవెన్యూ, మున్సిపల్, పోలీసు శాఖల సమన్వయంతో హైడ్రా అధికారులు 861 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని రక్షించారు. మార్కెట్ విలువ ప్రకారం ఈ భూమి విలువ రూ.15 వేల కోట్లకు పైగా ఉంటుందని పలువురు విశ్లేషించి అంచనా వేస్తున్నారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమికి పూర్తిగా ఫెన్సింగ్ వేసి ఆక్రమణలకు చెక్ పెట్టారు. ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న పేదలు, సామాన్యులపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని అధికారులు మైక్ ద్వారా స్పష్టం చేశారు.

**అక్రమ నిర్మాణాల తొలగింపు..**

కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా పలువురు నిర్మించిన పలు అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. ముఖ్యంగా ముఖీం సోదరుడు ఎఎ అజీం నిర్మించిన ఆరు అంతస్తుల మూడు టవర్లను తొలగించారు. అలాగే స్విమ్మింగ్‌పూల్‌తో కూడిన విలాసవంతమైన గెస్ట్ హౌస్, సుమారు 40 ఎకరాల్లో విస్తరించిన ఫామ్ హౌస్, గుర్రాల శాలలను ధ్వంసం చేశారు.

**కోర్టు ఆదేశాల అమలు..**

ఐలాపూర్ భూములపై 2013లో హైకోర్టు ఇచ్చిన యథాతథ స్థితి ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కోర్టు స్టే ఉన్నప్పటికీ అక్రమంగా ప్లాట్లు విక్రయాలు కొనసాగుతుండటాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలకు దిగింది.

**భూమి వివాదం నేపథ్యం**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో సర్వే నంబర్లు 1 నుంచి 220 వరకు మొత్తం 1263 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదిగా రికార్డుల్లో ఉంది. 2003లో హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశాల మేరకు అప్పటి జాయింట్ కలెక్టర్ ఈ భూమిని ప్రభుత్వ భూమిగా ప్రకటించారు. 1980 దశకంలో ఈ భూమిలో భాగంగా రాజగోపాల్‌నగర్ కాలనీ (495 ఎకరాలు), విద్యుత్ ఉద్యోగుల కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ (131 ఎకరాలు) లేఅవుట్లు ఏర్పడ్డాయి. కాగా, 475 ఎకరాలపై ఒక కుటుంబం హక్కులు ఉన్నట్లు పేర్కొంటూ కోర్టును ఆశ్రయించింది. ప్రస్తుతం ఈ వివాదాలకు సంబంధించిన పలు కేసులు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి.

**ప్రభుత్వం స్పష్టీకరణ..**

ప్రస్తుతం ఖాళీగా ఉన్న భూములను మాత్రమే రక్షిస్తూ ఫెన్సింగ్ వేస్తున్నామని అధికారులు తెలిపారు. ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగవని స్పష్టం చేశారు. కోర్టు తుది తీర్పు వచ్చే వరకు భూమిని యథాతథ స్థితిలో పరిరక్షించడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

**సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..**

ఐలాపూర్‌లో అక్రమార్కులు కట్టిన భవనాలను కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడానికి హైడ్రా చేపట్టిన ఆపరేషన్‌పై ప్రజల నుంచి పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం అవుతుంది. ఈ మేరకు ఆనంద్ నగర్ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఐలాపూర్ లోని సర్వే నంబర్ 1220 వరకు గల 1264 ఎకరాల భూ సమస్యను పరిష్కరించినందుకు బాధితులు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంతో స్థానికులలో సంబరాలు నెలకొన్నాయి. ఇది 40 ఏళ్ల కలగా వారు పేర్కొన్నారు.



## జమిలి ఎన్నికలకు కేంద్రం సిద్ధం!
# దేశంలో 'జమిలి' నగారా?

- 2027-28లో ఎన్నికల నిర్వహణకు కేంద్రం కసరత్తు!
- రాజ్యాంగ సవరణలు, న్యాయ నిపుణులతో చర్చలు పూర్తి..
- కే దేశం - ఒకే ఎన్నిక దిశగా అడుగులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే:**

భారత ఎన్నికల చరిత్రలో ఒక భారీ సంస్కరణకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. దేశవ్యాప్తంగా లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే 'జమిలి ఎన్నికల' (వన్ నేషన్ వన్ ఎలక్షన్) దిశగా కసరత్తు ముమ్మరమైంది. 2027 నవంబర్ లేదా 2028 ఫిబ్రవరి నాటికి ఈ ప్రక్రియను కార్యరూపంలోకి తీసుకురావాలని కేంద్రం యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. జమిలి ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే రాజ్యాంగపరమైన ఇబ్బందులను అధిగమించేందుకు కేంద్రం ఇప్పటికే న్యాయ నిపుణులతో సుదీర్ఘంగా చర్చించింది. రాజ్యాంగంలోని అధికరణలు 83 (లోక్‌సభ కాలపరిమితి), 172 (అసెంబ్లీల కాలపరిమితి) సహా మొత్తం ఐదు కీలక సవరణలు అవసరమని న్యాయ నిపుణులు సూచించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే 'ఒకే దేశం ఒకే ఎన్నిక'పై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను కేంద్ర ప్రభుత్వం లోతుగా పరిశీలిస్తోంది. విడివిడిగా ఎన్నికలు జరగడం వల్ల ప్రభుత్వ ఖజానాపై పడుతున్న వేల కోట్ల రూపాయల భారాన్ని తగ్గించవచ్చు. నిరంతరం ఎక్కడో ఒకచోట ఎన్నికలు ఉండటం వల్ల 'ఎన్నికల కోడ' అమల్లోకి వచ్చి అభివృద్ధి పనులు ఆగిపోతున్నాయి. జమిలి వల్ల ఐదేళ్ల పాటు పాలనపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టే అవకాశం ఉంటుంది. ఎన్నికల విధుల్లో నిమగ్నమయ్యే భద్రతా దళాలు, ప్రభుత్వ సిబ్బంది మరియు ఉపాధ్యాయులకు విరామం లభిస్తుంది. ఈ ప్రతిపాదనపై జాతీయ, ప్రాంతీయ పార్టీల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని పార్టీలు దీనిని స్వాగతిస్తుండగా, ఫెడరల్ స్ఫూర్తికి ఇది విరుద్ధమని మరికొన్ని పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా అసెంబ్లీల కాలపరిమితిని కుదించడం లేదా పెంచడం వంటి అంశాలపై ప్రతిపక్షాలు క్లారిటీ కోరుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే ఈ అంశంపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించే అవకాశం ఉంది. జమిలి ఎన్నికల బిల్లును పార్లమెంటులో ఆమోదించడంతో పాటు, మెజారిటీ రాష్ట్రాల ఆమోదం కూడా ఈ ప్రక్రియలో కీలకం కానుంది. ఒకవేళ కేంద్రం అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇస్తే, 2027 చివరి నాటికి దేశం సరికొత్త ఎన్నికల వ్యవస్థలోకి అడుగుపెట్టనుంది.

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

- అధికారికంగా ప్రకటించిన బోర్డు

**హైదరాబాద్, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే:**

తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే రిజల్ట్‌ను పొందవచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ ఫలితాలను నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని హాయ్ అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు పరిశీలించుకోవచ్చు.

# 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ

- సభాస్థలిని పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

**జగిత్యాల, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే:**

జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. సభాస్థలిని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ లక్షకు పైగా ప్రజలు హాజరవుతారని, అందుకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈశ్వర్ మాట్లాడుతూ ప్రజాభీష్టం మేరకే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రెండున్నరేళ్లలో తెలంగాణ అస్తవ్యస్తమైందని విమర్శించారు. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. జీవన్ రెడ్డి ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదని సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తించిన ఆయన బీఆర్,ఎస్‌లో చేరారని తెలిపారు. స్థానిక ప్రజలు, కార్యకర్తల అభిప్రాయంతోనే జీవన్ రెడ్డి వచ్చారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి మార్గదర్శనం, సూచనలతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

# వర్ణవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన పూలే

- మాజీ సీఎం కేసీఆర్ ఘన నివాళి

**హైదరాబాద్, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే:**

వర్ణ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన సామాజిక విప్లవకారుడు, సమసమాజ స్థాపన మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే అని బీఆరఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా పూలే జాతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. సమాజంలో వర్ణ, కుల లింగ వివక్షను రూపుమాపి సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు పూలే అని పేర్కొన్నారు. సబ్బండ వర్ణాలు సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు వేయాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని చెప్పిన జ్యోతిరావు పూలే ఆశయాలు ఎల్లకాలం ఆచరణీయమైనవని అన్నారు. తన భార్య సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పించి మరీ, చదువు నిరాకరించబడిన భారత మహిళకు విద్య నేర్పాలనే ద□ృఢ సంకల్పాన్ని అనేక కష్టనష్టాల నడుమ అమలు చేసిన మహిళాభ్యుదయ మార్గదర్శి అయ్యారని అని తెలిపారు. పూలే ఆశయాలను నిజం చేస్తూ తన పదేండ్ల ప్రగతి పాలనలో సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అమలు చేసి ఫలితాలను సాధించిన పలు రకాల పథకాలను కార్యాచరణను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. బీసీ కులాల విద్య కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి వారికి అంతర్జాతీయ స్థాయి విద్యనందించినామని తెలిపారు. బీసీ కులాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు పూలే ఆశయాలకు అనుగుణంగా తాము గత ప్రభుత్వంలో అమలులోకి తెచ్చిన ప్రగతి కార్యాచరణను చిత్తశుద్ధితో కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తద్వారా మాత్రమే మహాత్మాపూలేకు మనం ఘన నివాళి అర్పించిన వారమవుతామని కేసీఆర్ స్పష్ఠం చేశారు.

# జీసీసీల గమ్యస్థానంగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి

పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. నైపుణ్యాలతో కూడిన టేలెంట్ పూల్, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ట్రాఫిక్ సమస్య లేని రోడ్లు, అందుబాటులో ఉండే అద్దెలు ప్రముఖ కంపెనీలని ఆకర్షిస్తున్నాయని తెలిపారు. న్యూయార్క్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే పికో టెక్నాలజి సంస్థ ప్రతినిధులు సచివాలయంలో శ్రీధర్‌బాబుతో శనివారం భేటీ అయ్యారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఫైనాన్సియల్ మార్కెట్‌కు సంబంధించిన సేవలు అందించే పికో టెక్నాలజీ సంస్థ పికో టెక్నాలజీ ఇండియా అనే అనుబంధ కంపెనీ ద్వారా ఇక్కడ జీసీసీ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ సంసర్భంగా శ్రీధర్‌బాబు వారికి ఇక్కడి అవకాశాలు, మౌలిక వసతుల గురించి వివరించారు. రానున్న 510 సంవత్సరాలు, తర్వాత 20 సంవత్సరాల అవసరాలకు తగిన విధంగా మౌలిక సదుపాయాలు




మెరుగుపర్చేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. బెంగళూరు, ముంబయి నగరాలతో పోలిస్తే ఇక్కడ ఆఫీసు స్థలాల ఆక్యుపెన్సీ 73 శాతం ఉందని చెప్పారు. ముంబయిలో అది 52 శాతం మాత్రమేనని తెలిపారు. బెంగళూరు, ముంబయి మెట్రో నగరాల్లో ట్రాఫిక్, వాయు కాలుష్యం ప్రధాన సమస్యలుగా మారినందున ఐటి సంస్థలు, జిసిసిలు హైదరాబాద్‌కు తరలి వస్తున్నాయని తెలిపారు.

**రహదారుల అభివృద్ధికి భారీగా నిధులు : కోమటిరెడ్డి**

ఇప్పుడున్న నెహ్రూ రింగ్ రోడ్డుకు 30 కిలోమీటర్ల వెలుపల రీజనల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నట్టు ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. దానికి అనుబంధంగా రేడియల్ రోడ్లు ఏర్పాటవుతున్నాయని, రింగ్ రోడ్ల పక్కన రైలు మార్గాన్ని కూడా ఏర్పాటు చేసి రవాణా సదుపాయాలను ప్రపంచంలోని పెద్ద నగరాలను తలదన్నేలా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. హయత్‌నగర్ ఎల్బీనగర్‌ల మధ్య డబుల్ డెక్కర్ రోడ్డు నిర్మిస్తున్నట్టు చెప్పారు. కింది రోడ్డు స్థానిక ట్రాఫిక్ అవసరాలకు వినియోగిస్తామని, పైన ఉండే రెండు అంతస్థుల రోడ్లు నగరం నుంచి వెలుపలకు, లోపలికి వచ్చే వాహనాల కోసం ప్రత్యేకిస్తామని చెప్పారు. నాగపూర్ తర్వాత డబుల్ డెక్కరో రోడ్లు నిర్మిస్తున్న నగరం ఇదేనని అన్నారు. రెండు నెలల్లో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. సమావేశంలో పికో టెక్నాలజి వ్యవస్థాపక సిఇఓ జారొడ్ యుస్టర్, పికో ఇండియా సిఈవో హరి కోదండరామన్, డైరెక్టర్ సీతారాం తదితరులు పాల్గొన్నారు. పికో టెక్నాలజి సీఈవో జారొడ్ యుస్టర్‌కు మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి జ్ఞాపిక అందజేశారు.

# పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు : బండి సంజయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే:**

అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం మహాత్మా జ్యోతి రావు పూలే అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళుల ర్పించారు. విద్య పరంగా, ఆర్థికంగా సమాజం అభివృద్ధి కోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు. ఆ రోజుల్లోనే బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. గ్రామాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు పూలే అని చెప్పారు. సతీమణి సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాదిమంది పేదలకు అక్షర జ్ఞానాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. కాగా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు పూలే ఆశయాలకు, స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగిస్తోందని బండి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉందని తెలిపారు. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను చేతల్లో చూపాలని బండి సంజయ్ కోరారు.

# పంట కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

- సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన
- సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే:**

పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డును హరీష్ రావు శనివారం సందర్శించారు. నాలుగు రోజులుగా పొద్దు తిరుగుడు, మొక్కజొన్న కొనుగోలు చేయడం లేదని రైతులు ఆయనకు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూస్తోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డులను అధికారులు సందర్శించాలన్నారు. చాలాచోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమంటున్నారు.. కానీ పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



# హర్మూజ్ దాటిన మరో భారతీయ నౌక

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే:**

యూఎస్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక తొలిసారిగా ఒక భారత రిజిస్టర్డ్ నౌక హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఎల్‌పీజీ గ్యాస్‌తో బయలుదేరిన జగ్ విక్రమ్ నౌక శుక్రవారం రాత్రి జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో మార్చి నుంచి ఇప్పటివరకూ హర్మూజ్‌ను దాటిన భారత సరకు రవాణా నౌకల సంఖ్య తొమ్మిదికి చేరింది. అంతేకాక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ జలాల్లో మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు ఉన్నాయి. ఇవి కూడా త్వరలో హర్మూజ్‌ను దాటనున్నట్టు తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నానికి జగ్ విక్రమ్ నౌక హర్మూజ్‌కు తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌకలో సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ ఉన్నట్టు సమాచారం. మధ్యస్థాయి సరకు రవాణా సామర్థ్యం కలిగిన ఈ నౌక ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందినది. మరికొన్ని రోజుల్లో ఈ నౌక భారత్‌కు చేరుకుంటుంది. గల్ఫ్‌లో ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచి అనేక నౌకలు హర్మూజ్‌కు పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో నిలిచిపోయాయి. జగ్ విక్రమ్‌తో పోలిస్తే రెండింతల సామర్థ్యం ఉన్న గ్యాస్ క్యారియర్లు కూడా వీటిల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లోని భారత నౌకల్లో ఒక ఎల్‌పీజీ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎలఎన్‌జీ క్యారియర్, ఒక కెమికల్ ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటెయినర్ ట్యాంకర్లు, రెండు బల్క్ క్యారియర్లు ఉన్నాయి.

# తృణమూల్‌కు ఓటమి భయం

**కోల్‌కతా, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే:**

పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉన్నదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో శనివారం ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని అన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పూర్వ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం.. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం.. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం..

# మహిళా విద్యకు ఆద్యులు పూలే దంపతులు

- ఓబీసీల, మహిళాభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయం
- జ్యోతిరావు పూలేకు నివాళులర్పించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 11, సిరి న్యూస్‌టుడే:**

ఓబీసీల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి కొనియాడారు. సామాజిక విప్లవకారుడైన జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. అంబర్‌పేటలోని పూలే విగ్రహానికి శనివారం ఆయన పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిరావు పూలే, ఆయన భార్య సావిత్రిబాయి పూలేలు దేశంలో మహిళా విద్యకు ఆద్యులని, వారు వేసిన పునాదుల వల్లే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. వెనుకబడిన తరగతులు, సమాజంలో అణగారిన వర్గాల విముక్తి కోసం, వారి సామాజిక సమానత్వం కోసం పూలే దంపతులు తమ జీవితాంతం అంకితభావంతో పనిచేశారని గుర్తు చేశారు.



**మహిళా రిజర్వేషన్లు – విప్లవాత్మక నిర్ణయం**

మహిళా హక్కుల విషయంలో పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నరేంద్ర మోదీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించే చరిత్రాత్మక నిర్ణయం, పూలే కలలను నిజం చేసే దిశగా వేసిన విప్లవాత్మక, సాహసోపేతమైన నిర్ణయమని అభివర్ణించారు. పూలే స్ఫూర్తితోనే వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా ఇలాంటి సమగ్ర గణన జరగడం ఇదే తొలిసారి అని స్పష్టం చేశారు. బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి పూలే చేసిన పోరాటమే ఈ నిర్ణయానికి ప్రధాన స్ఫూర్తి అని పేర్కొన్నారు.

**దివ్యాంగుల సంక్షే కేంద్ర ప్రభుత్వ పథకాలు**

పూలే 200వ జయంతి ఉత్సవాలను బీజేపీ, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నాయని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరపున సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని సనత్‌నగర్, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న దివ్యాంగులను గుర్తించి వారికి అవసరమైన వివిధ పరికరాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. సికింద్రాబాద్ నియోజకవర్గం లాలాపేట్ డివిజన్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో దివ్యాంగులకు అవసరమైన పరికరాలను ఆయన పంపిణీ చేశారు. బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్స్, సాధారణ ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్ (చెవిటి వారికి), ఊతకర్రలు, సెల్‌ఫోన్లు వంటివి ఉన్నాయి. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రూ.2కోట్ల విలువైన వస్తువులను సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో దివ్యాంగుల కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం మంజూరు చేసిందని, సమాజంలో అందరికంటే చిట్టచివర ఉన్న వ్యక్తికి మొదటగా సహకారం అందించాలన్నదే ప్రధాని ఆలోచన అని చెప్పారు. మోదీ ప్రభుత్వం విద్య, ఉద్యోగాల్లో దివ్యాంగుల రిజర్వేషన్లను 3 శాతం నుండి 4 శాతానికి పెంచిందన్నారు. దివ్యాంగులను ఎవరైనా విమర్శించినా, అవహేళన చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ యాక్ట్ తరహాలో చట్టాలను తీసుకొచ్చామన్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగుల కోసం ప్రత్యేకమైన ర్యాంప్‌లు, క్యూ లైన్లు, వాష్ రూమ్స్ ఏర్పాటు చేయడానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. దివ్యాంగుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




**రామచంద్రపురం, ఏప్రిల్ 11, ( సిరి న్యూస్ ):**

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పట్టణంలో కావాలి శ్రీరాములు మరియు వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమానత్వం, విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త అని అన్నారు. ఆయన తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి తొలి బాలికల పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద రాజు, జైపాల్, శ్రీ రాములు, రాములు యాదవ్, బల్ల నర్సింగ్, గడ్డం కుమార్, మల్లేష్, కావాలి నర్సింహ, దేవరాజు సత్యనారాయణ, బంటు సత్యనారాయణ, శ్రీను, నరేష్, ప్రతాప్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు స్ఫూర్తిదాయకం

**ఎమ్మెల్యే జిఎంఆర్**




**రామచంద్రపురం, ఏప్రిల్ 11, ( సిరి న్యూస్ ):**

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. వెనుకబడిన వర్గాల బాలికల విద్యకు పాఠశాలలు ప్రారంభించి సమాజంలో మార్పుకు శ్రీకారం చుట్టిన మహనీయుడని పేర్కొన్నారు. పూలే చూపిన సమానత్వం, విద్యా ప్రాధాన్యత మార్గం నేటి సమాజానికి ఎంతో అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రుద్రారం శంకర్, వెంకటేష్, శ్రీరాములు, చంద్రశేఖర్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న

- **టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్**

**కొల్చారం ఏప్రిల్ 11,.( సిరి న్యూస్)**



రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని టీపీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్ మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ ఓ ప్రైవేట్ హోటల్ లో రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన గౌరవనీయులు శ్రీ వేం నరేందర్ రెడ్డి శుక్రవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొని వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దలు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. రాజ్యసభలో తెలంగాణ వాణిని మరింత బలంగా వినిపించి తెలంగాణ అభివృద్ధిలో మరింత భాగస్వామ్యం కావాలని కోరారు.

## విద్యా విప్లవానికి నాంది పలికిన మహనీయుడు పూలే.!

- **ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు**
- **సామాజిక అసమానతనలు తొలగించడమే పూలే ఆశయం**
- **మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను ఆచరించాలి -**
- **తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆటపాటలతో సభా సందడి**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ ఏప్రిల్, 11(సిరిన్యూస్)**

విద్యా విప్లవానికి నాంది పలికిన మహనీయులు మహాత్మ జ్యోతిభా పూలే అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.మహిళల విద్యకు ప్రాధా న్యతనిస్తూ తొలి బాలికల పాఠశాలను స్థాపించరన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల్లోముఖ్య అతిధిగా పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ , వివిధ కుల సంఘాల నాయకులలతో కలిసి కలెక్టర్ పాల్గొని, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ**

ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసం అని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి శ్రమించి, అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపట్టారన్నారు.దేశంలోని అణగారిన వర్గాల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమాన త్వం, విద్య, న్యాయం కోసం చేసిన కృషి స్ఫూర్తి దయాకమన్నారు.ఈ కార్యక్ర మంలో సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగా కిషన్ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దొంత నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయి బ్రాహ్మణి సంఘం అధ్యక్షులు ఉప్పల స్వామి, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి






- **మెదక్ లో మత్తు పదార్థాల చికిత్స కేంద్రం ప్రారంభం**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ ఏప్రిల్,11(సిరిన్యూస్)**

మత్తు పదార్థాలకు యువతను దూరంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ సునీతా దేవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ డా:శివదయాలతో కలిసి మత్తుపదార్థాల చికిత్స కేంద్రాన్ని ప్రారంభించారు. మత్తుపదార్థల చికిత్స కేంద్రం పని విధానాన్ని, ల్యాబ్ లను, కౌన్సిలింగ్ ప్రదేశాన్ని, చికిత్స విధానాన్ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సూపర్డెంట్ ఛాంబర్ లో వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలని, చెడు వ్యసనాలు అలవాటు పడిన వారిని తక్షణమే చికిత్స అందించి, సాధారణ వ్యక్తులుగా తీర్చిదిద్దాలని వైద్యులకు పిలుపునిచ్చారు. మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.మత్తు పదార్థాలు బానిసైతే జీవితాలు చీకటి మార్గం వైపు పయనిస్తాయని, అలాంటి చెడు దారిని ఎన్నుకోకుండా యువత సన్మార్గం వైపు ప్రయాణించాలన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల నియంత్రణపై వైద్య విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రం, షీల్డ్ ను బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సిఐ మహేష్ వైద్యాధికారులు , వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో మహాత్మా జ్యోతి రావు పూలే కు ఘనంగా నివాళులు

**రామాయంపేట, ఏప్రిల్ 11(సిరి న్యూస్)**



జ్యోతి సావిత్రిబాయి పూలే 200 వ జయంతి కార్యక్రమాన్ని రామాయంపేట పట్టణంలోని పూలే విగ్రహాల చెంత ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండర్ అశ్విని శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద ఆలు పెరగని పోరాటం చేసి మహిళా హక్కులను సాధించిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు. అలాగే ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి అని, సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి అనేక ప్రయత్నం చేసిన సామాజిక ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని అన్నారు. అలాగే మహాత్ములు చూపిన బాటలో యువత నడుస్తూ చెడు మార్గాన్ని వదిలిపెట్టి సన్మార్గంలో నడుస్తూ మంచి లక్షణాలను అలవాటు చేసుకొని మంచి యువకులుగా ఎదగాలని, సమాజానికి మన వంతుగా ఎంతో కొంత సహాయం చేయాలని, మహనీయుల ఆశయాలను పునికిబుచ్చుకొని మన చుట్టూ ఉన్న ప్రాంతమునకు, ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాతూరి రాజు , కౌన్సిలర్ శంకర్ గౌడ్, అబ్రమైన గంగా రాములు , అల్లాడి వెంకట్, చిలుక స్వామి, భూమ సిద్ధ రాములు , భూమ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

**నర్సాపూర్ ఏప్రిల్ 11 (సిరి న్యూస్)**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమాజంలో సమానత్వం , విద్య హక్కుల కోసం కృషిచేసి సామాజిక చైతన్యానికి మార్గదర్శకుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్ నివాసంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత సంస్కర్తగా జ్యోతిరావు పూలే చిరస్థాయిగా నిలిచారు అని మహిళా విద్యకు శ్రీకారం చుట్టి సామాజి చైతన్యం తెచ్చారని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# బీడీ కార్మికులకు పెరిగిన జీతభత్యాలను వెంటనే అమలు చేయాలి

**• లేకుంటే సెంటర్ల ముందు ఆందోళన చేపడతాం**

**రామాయంపేట, ఏప్రిల్ 11(సిరి న్యూస్)**

రామాయంపేట పట్టణ కేంద్రంలో ఉన్న ఉత్తం బిడి సెంటర్లో బీడీ కార్మికులకు పెరిగిన కరపత్రం విడుదల చేయడం జరిగింది. ప్రతి 1000 బీడీలకు ఐదు రూపాయల 50 పైసలు పెరిగింది. అలాగే ప్యాకింగ్ చేసే వాళ్లకు లక్ష బీడీలకు ఎనిమిది రూపాయల 60 పైసలు పెరిగింది. ఇట్టి పెరిగిన వేతనము ఈ నెల నుండి అమలు చేయాలని యజమాన్యాలను కోరడం జరిగింది.అమలు చేయకుంటే సెంటర్లో ముందు ఆందోళన కార్యక్రమాలు


తేది: 01-04-2026 నుండి పెరిగిన కరవు భత్యం

| | |
|---|---|
| కనీస వేతనం | రూ|| 118=85 పైసలు |
| కరవు భత్యం ( V.D.A ) | రూ|| 113=80 పైసలు |
| | రూ|| 232=64పైసలు |
| బోనస్ 8.33% | రూ|| 19=38 పైసలు |
| సంవత్సరాది సెలవులతో కూడిన వేతనం5% | రూ|| 11=63 పైసలు |
| జాతీయ పండగ సెలవులతో కూడిన వేతనం 2% | రూ|| 04=65 పైసలు |
| మొత్తం 1000 బీడీలకు కూలీ | రూ|| 268=31 పైసలు |



చేస్తామని బీడి కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగారెడ్డి,రాష్ట్ర సహాయ కార్యదర్శి అయ్యవారు లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర బీడీ యూనియన్ సీనియర్ నాయకులు గంగాధర్, మరియు పార్వతి, బాలాపూర్ బీడీ కార్మికులు లావణ్య శ్యామల రాజవ్వ లక్ష్మి మంజుల శ్రీనివాస్ నర్సింలు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూలె జయంతి వేడుకలు

**వెల్దుర్తి ఏప్రిల్ 11,( సిరి న్యూస్ ):**

వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్యతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళా విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఆయన చూపిన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, నర్సింహా రెడ్డి, విజయ్ మోహన్ రాజు, ఖదీర్ పాషా, చార్లెస్, వెంకట్ రెడ్డి, జయసుధ, అమూల్య, నవనీత, రాధిక ప్రియదర్శిని, రేణుక దేవి, ప్రశాంతిదేవి తదితరులు పాల్గొన్నారు.




# రోడ్లపై అక్రమణలకు చెక్ హైడ్రా కూల్చివేతలు






**• రోడ్డు విస్తరణకు మార్గం సుగమం హైడ్రా డ్రైవ్**


**అమీన్ పూర్ ఏప్రిల్ 11 సిరి న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలోని బీరంగూడ నవ్య చౌరస్తా నుండి ఐలాపూర్ చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా విస్తరించిన అక్రమనలను, షెడ్లను హైడ్రా ఆధ్వర్యంలో శనివారం కూల్చివేతలు చేపట్టారు. నిత్యం ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపట్టామని అన్నారు. రహదారి విస్తరణకు అడ్డంగా ఉన్న షెడ్ల నిర్మాణాలను పూర్తిగా తొలగించారు.ప్రజలకు రాకపోక లు సులభం అయ్యేలా ఈ చర్యలు చేపట్టామని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై మరిన్ని డ్రైవులు నిర్వహిస్తామని హైడ్రా అధికారులు తెలిపారు. భవిష్యత్తులో రోడ్లకు ఇరువైపులా షెడ్లను ఏర్పాటు చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కూల్చివేత కార్య క్రమంలో హైడ్రా సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**వేంసూర్ సిరి న్యూస్ :**

మండలంలోని రామన్నపాలెం గ్రామంలో జరిగిన వివాహ వేడుకతో పాటు గణేష్పాడు గ్రామంలో జరిగిన కుటుంబ పరామర్శ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. రామన్నపాలెంలో వెలగపూడి సత్య నారాయణ–లక్ష్మి దంపతుల మనవరాలు, సర్వేశ్వ రరావు– స్వప్న దంపతుల కుమార్తె దీపిక వివాహ వేడుకకు హాజరైన ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పెనుబల్లి మండల పరిధిలోని గణేష్పాడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన జుంజునూరి భాస్కరరావు కుటుంబాన్ని పరామర్శించారు. భాస్కరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఓదార్చారు. కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. భాస్కరరావు మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కస్టమర్లకు నరకం చూపిస్తున్న జేఎస్ఆర్ గ్యాస్ నిర్వాహకులు

**• వినియోగదారుల ఆవేదన**

**సత్తుపల్లి సిరి న్యూస్ :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజ కవర్గం కల్లూరు పట్టణ కేంద్రంలోని జేఎస్ఆర్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, సిబ్బంది కస్టమర్లకు తీవ్ర ఇబ్బందులు కలిగి స్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. మధిర రోడ్డులో ఉన్న మరో గ్యాస్ ఏజెన్సీ (లక్ష్మీ ఏజెన్సీ) తెల్లవారు జామున 4 గంటలకే సేవలు ప్రారంభించి వినియోగదా రులకు సిలిండర్లు అందిస్తుండగా, జేఎస్ఆర్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది మాత్రం ఉదయం 10 గంటల తర్వాతే కార్యాల యానికి వస్తున్నారని చెబుతున్నారు. ఓటీపీ రాలేదని, కేవైసీ పూర్తికాలేదని, వేలిముద్రలు అవసరమని చెప్పి గంటల తరబడి క్యూలో నిలబెట్టిన తర్వాత తిరిగి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి తీవ్ర ఉష్ణోగ్రతలు ఉన్నా కనీసం నీడ కోసం టెంట్ కూడా ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. తాము తెల్లవారు జామున వచ్చి వేచిఉంటే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దురుసుగా మాట్లాడుతు న్నారని అంటున్నారు. అదేవిధంగా ముచ్చవరం రోడ్డులోని మరో గ్యాస్ ఏజెన్సీ నుంచి రాత్రి వేళల్లో కొంతమంది హోటల్ యజమానులు ఆటోల్లో సిలిండర్లు తీసుకెళ్తున్నట్లు కూడా విశ్వసనీయ సమాచారం ఉందని స్థానికులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సివిల్ సప్లయ్ అధికారులు, కల్లూరు మండల రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.




# ఎట్టకేలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సిసి రోడ్డు మంజూరు



**కొల్చారం ఏప్రిల్ 11,(సిరి న్యూస్)**

మండల కేంద్రమైన కొల్చారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ దాదాపు 50 సంవత్సరాల క్రితం ఏర్పడిన పాఠశాల అక్కడికి వెళ్లాలంటే మట్టిరోడే శరణ్యం. ఇటీవల జాతీయ గ్రామీణ ఉపాధి హామీలు సీసీ రోడ్డు మంజూరు కావడంతో కొత్త సర్పంచ్ కొత్త పాలకవర్గం ఏర్పడడంతో పాఠశాలకు వెళ్లేందుకు సీసీ రోడ్డు కచ్చితంగా కావాలని విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేయడంతో శనివారం నాడు సిసి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేల మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లిన ఘనత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొల్చారం దే. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ ఉప సర్పంచ్ గోపి వార్డు సభ్యులు సత్యనారాయణ ఎండుగుల కృష్ణ చాకలి నాగేష్ శేఖర్ డాక్టర్ బాలరాజు కొత్త యాదగిరి మాజీ సర్పంచ్ ఆశన్న గారి శ్రీశైలం చౌరి గారి నర్సింలు ఎండుగుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



**సత్తుపల్లి సిరి న్యూస్:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు నూతన బస్టాండ్‌లో కల్లూరు శాంతినగర్ పెద్దల ఆధ్వర్యంలో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ పెద్దలు, మాజీ ఎంపీటీసీ ఖమ్మంపాటి పుల్లారావు, మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ వెంగళ వెంకటేశ్వర్లు, వరదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతినగర్ పెద్దల సేవా కార్యక్రమాన్ని ప్రయాణికులు, టీం సత్తుపల్లి ప్రతినిధులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## సత్తుపల్లి–తిరుపతి సూపర్ లగ్జరీ బస్సు చార్జీల తగ్గింపు



**సత్తుపల్లి సిరి న్యూస్:** సత్తుపల్లి నుంచి తిరుపతి వెళ్లే సూపర్ లగ్జరీ బస్సు చార్జీలను తగ్గించినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనా రాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సెక్టార్‌లో తిరిగే సూపర్ లగ్జరీ బస్సులకు 16 శాతం నుంచి 40 శాతం వరకు రాయితీ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గుంటూరు–తిరుపతి మధ్య 18 శాతం (రూ.110), చిలకలూరిపేట–తి రుపతి మధ్య 19 శాతం (రూ.100), ఒంగోలు–తిరుపతి మధ్య 22 శాతం (రూ.30), నెల్లూరు–తిరుపతి మధ్య 24 శాతం (రూ.20), నాయుడుపేట–తిరుపతి మధ్య 33 శాతం (రూ.30), శ్రీకాళహస్తి–తిరుపతి మధ్య 40 శాతం (రూ.20) రాయితీ ప్రకటించినట్లు వివరించారు. ఈ అవకాశాన్ని సత్తుపల్లి డిపో పరిధిలోని తిరుపతి భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కోస్ని గ్రామంలో జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ



**కాగజ్‌నగర్‌సిరి న్యూస్:** మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శనివారం కాగజ్‌నగర్ మండలం కోస్ని గ్రామంలో ఆయన విగ్రహావి ష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గాన్ని ప్రతిఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, కోస్ని గ్రామ సర్పంచ్ వాసాకే పుల్లబాయ్, కాగజ్‌నగర్ మండల అధ్యక్షులు పార్వతి అంజన్న, బట్టుపల్లి సర్పంచ్ రాజేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బహుజనుల భగవంతుడు జ్యోతిబా పూలే



బెజ్జూర్(సిరిన్యూస్): బహుజనుల భగవంతుడు జ్యోతిబా పూలే అని మాలి సంఘం మండల అధ్యక్షులు ఆదే అశోక్ అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శనివారం బెజ్జూర్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిబాపూలే సామాజిక విప్లవ పితామహుడిగా, స్త్రీ విద్య కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడిగా గుర్తింపు పొందారని అన్నారు. 19వ శతాబ్దంలో అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడి 1848లో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిర స్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం జిల్లా నాయకులు కొట్రంగి రామకృష్ణ, మండల నాయకులు సురేష్, శంకర్, నందయ్య, మోహన్ రావు, కృష్ణ, చిరంజీవి, తెలంగాణ జావిద్, పుల్లూరి సతీష్, దుర్గం తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ఆదిలాబాద్(సిరిన్యూస్): సమాజంలో సమానత్వం, కుల వివక్ష నిర్మూలన కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాటం ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డీసీసీ) కార్యాలయంలో శనివారం పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాలు, మహిళల హక్కుల కోసం పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బెజ్జంకి అనిల్, గోలి సంజయ్, మంగేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



ఆదిలాబాద్(సిరిన్యూస్): అఖిల భారతీయ మాలి మహా సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పూలే చౌక్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాలి మహా సంఘ నేతలు సంఘ ఉద్యమ పతాకాన్ని ఎగరేసి, మహాత్మ పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.సాంబన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ గురునూలే, రాష్ట్ర కోశాధికారి సతీష్ గురునూలే, జిల్లా అధ్యక్షులు డి.విజయ్ కుమార్, పటేళ్ల సంఘం అధ్యక్షులు రాగి గంగారాం, మాలి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు అంబేకర్ చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు భాస్కర్, రాగి రామ్ కిషన్, సావిత్రిబాయి పూలే మహిళా మండలి సభ్యులు కల్పన పెట్కులే, రాగి గంగుతాయి, శాలిని ప్రధాన్, రాగి రోహిత తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం



తాండూర్(సిరిన్యూస్): ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్‌టీయూ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహమ్మద్ హబీబ్ పాషా ఆరోపించారు. శనివారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబీలో తాండూర్ మండల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఆటో కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వం అమలు చేసిన రూ.5లక్షల ప్రమాద బీమా పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు సదుపాయం కారణంగా ఆటో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ ప్రభావంతో ఇప్పటివరకు సుమారు 120 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు పథకంతో రోడ్డు ప్రమాదాలు పెరిగాయని, ప్రభుత్వం మాత్రం వాటిని విజయంగా చూపిస్తుందని విమర్శించారు. సింగరేణి కార్మికులకు ప్రమాద బీమా ప్రకటించిన ప్రభుత్వం, ఆర్టీసీ కార్మికులకు ఒక కోటి రూపాయల బీమా ప్రకటించడం శోచనీయమని అన్నారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం చనిపోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, సంక్షేమ బోర్డు ఏర్పాటు, సంవత్సరానికి రూ.12వేల ఆర్థిక సహాయం, ప్రతి మండల కేంద్రంలో ఆటో భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ చలానా ఫైన్లు తగ్గించాలని, ఫైనాన్సర్ల ఆగడాలను అరికట్టేందుకు కొత్త చట్టాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలి

- ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున




వరంగల్(సిరిన్యూస్): రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ అండర్ రైల్వే బ్రిడ్జి ఓంకార్ భవన్‌లో ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు గూడా సాయిరాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాహక్కు చట్టాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు. విద్యా సంవత్సరం ముగియకముందే ముందస్తు అడ్మిషన్ల పేరుతో ఫీజుల మోత మోగిస్తున్నారని విమర్శించారు. ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చేశాయని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నాయని మండిపడ్డారు. ఫీజు నియంత్రణకు సంబంధించిన ఉత్తర్వులు ఉన్నప్పటికీ అవి అమలులో లేవని అన్నారు. విద్యాహక్కు చట్టం సెక్షన్–6 ప్రకారం అడ్మిషన్లు జరగాల్సి ఉండగా, నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలాగే ద్వంద వైఖరిని అనుసరిస్తోందని విమర్శించారు. సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్, సహాయ కార్యదర్శి మార్త నాగరాజ్, రాకేష్, విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులు మహేష్, కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు అరవింద్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయాన్ని విస్మరించిన పాలకులు

**వర్గ పోరాటాలే ప్రత్యామ్నాయం**



వరంగల్(సిరిన్యూస్): సామాజిక న్యాయాన్ని విస్మరించి ఆర్థిక, సామాజిక అంతరాలను పెంచే విధానాలతో పాలకులు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి విమర్శించారు. వర్గ, సామాజిక పోరాటాలే దోపిడికి ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ఎంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా ములుగు రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి దళితులు, మహిళలకు విద్య హక్కుగా ఉండాలని విశ్వసించిన మహనీయుడని అన్నారు. తన భార్యను తొలి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది బాలికల విద్యకు పునాది వేసిన సంఘ సంస్కర్తగా కొనియాడారు. జమీందారులకు వ్యతిరేకంగా రైతులను సంఘటితం చేసి హక్కుల కోసం పోరాడిన విప్లవకారుడని తెలిపారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా సమానత్వ సమాజం కోసం ఆయన చేసిన కృషి నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మనువాద భావజాలాన్ని ప్రోత్సహిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలను విస్మరించి పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం వర్గ, సామాజిక పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్.రెడ్డి హంస రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, నీల రవీందర్, మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు చీపురు ఓధయ్య, మంద భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో మార్పు

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



ఆదిలాబాద్(సిరిన్యూస్): చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంటరానితనం, స్త్రీ, పురుష అసమానతల నిర్మూలనకు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే పేద వర్గాల విద్యాభివృద్ధికి పూలే మార్గం చూపారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ పూలే ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. జిల్లాలో త్వరలోనే బీసీ ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పూలే జీవిత చరిత్ర ఆడియో సీడీని ఆవిష్కరించి, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, సంక్షేమ అధికారులు సోనియా, సునీత కుమారి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హీరాపూర్ గ్రామంపై సీఎం ప్రత్యేక దృష్టి

- త్వరలో గ్రామ పర్యటనకు వచ్చేలా సంప్రదింపులు
- మాజీ ఎంపీ సోయం బాపురావు



**ఆదిలాబాద్(సిరిన్యూస్):** ఇంద్రవెల్లి మండలం హీరాపూర్ గ్రామ సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని మాజీ ఎంపీ సోయం బాపురావు తెలిపారు. సీఎం గ్రామ పర్యటనకు వచ్చేలా త్వరలో సంప్రదింపులు జరుపుతామని పేర్కొ న్నారు. శనివారం హీరాపూర్ గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలపై సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. సోయం బాపురావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో హీరాపూర్ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు త్వరలో గ్రామానికి రావాలని గ్రామస్తులు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల పిప్పిరి గ్రామంలో జరిగిన ప్రజాపాలన–ప్రగతి బాట సభలో కూడా సీఎం గ్రామాన్ని సందర్శిస్తానని చెప్పడం గ్రామ ప్రజల్లో ఆశలు పెంచిందని అన్నారు. హీరాపూర్ గ్రామంలో రోడ్లు, తాగునీరు, విద్యుత్, విద్య, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, రాజ్ గోండ్ సేవ సమితి ఆసిఫాబాద్–ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సిడం అర్జు, విషం రావు, తానాజీ, ఇంద్రవెల్లి అధ్యక్షులు కనక తులసిరాం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ పటేల్‌లు, మహాజన్‌లు, దేవరీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ ఖబ్రస్తాన్ స్థల ప్రొసీడింగ్ పంపిణీ



**ఎల్లారెడ్డిపేట(సిరిన్యూస్):** మండల కేంద్రంలోని ముస్లిం ఖబ్రస్తాన్ నిండిపోవడంతో మృతదేహాల అంత్యక్రియలకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామ శివారులోని సర్వే నం. 800/పి లో ఉన్న సుమారు 6 ఎకరాల అసైన్డ్ భూమిలో నుంచి ఒక ఎకరం భూమిని ప్రభుత్వానికి, అధికారులకు వినతులు అందజేయగా అధికారులు సర్వే నిర్వహించి ఖబ్రస్తాన్‌కు స్థలం కేటాయించారు. శనివారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సాబేరా బేగం ప్రొసీడింగ్ కాపీని ముస్లిం కమిటీ సభ్యులకు అందజేశారు. ఖబ్రస్తాన్ కోసం కేటాయించినట్లు తెలిపారు. అప్పటి జిల్లా కలెక్టర్ ఈ1/766/2025, జూన్ 9న ప్రొసీడింగ్ జారీ చేయడం జరిగిందని, అనంతరం తహశీల్దార్ స్థలాన్ని పరిశీలించి హద్దులు నిర్ణయించి ముస్లిం కమిటీకి అప్పగించినట్లు వివరించారు. ఖబ్రస్తాన్ మంజూరుకు సహకరించిన అప్పటి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కాంగ్రెస్ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మండల తహశీల్దార్ సుజాత, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్‌కు ముస్లిం కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం కమిటీ అధ్యక్షులు షాదుల్లా, గ్రామ అధ్యక్షులు జహంగీర్, అయుబ్, ఉపాధ్యక్షులు లాల్ మహమ్మద్, షాదుల్, ముస్తాక్, లతీఫ్, రఫీక్, తాజ్, రఫీక్, మోయిస్, షకీల్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**ఉద్యమ కెరటం, బెజ్జూర్:** పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బెజ్జూర్ ఎస్సై సర్తాజ్ పాషా సూచించారు. మండలంలోని గపాయి గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన గ్రామస్తులకు సైబర్ మోసాలు, పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్పకూడదని, గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు. ఆన్‌లైన్ లోన్ యాప్‌లు, పార్ట్‌టైం జాబ్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. కేవైసీ అప్‌డేట్, విద్యుత్ బిల్లు పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లను నమ్మవద్దని తెలిపారు. “డిజిటల్ అరెస్ట్” పేరుతో భయపెట్టే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే బంగారు గొలుసు చోరీలు, గంజాయి రవాణా, మద్యం అక్రమ రవాణా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకుని పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఔషధ నియంత్రణపై అవగాహన అవసరం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్(సిరిన్యూస్):** సమాజంలో ఔషధాల వినియోగంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా శనివారం రిమ్స్ ఆడిటోరియంలో ఔషధ నియంత్రణపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, ఉపన్యాస పోటీల విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఔషధాలను సరైన విధంగా, వైద్యుల సూచన మేరకే వినియోగించాలని సూచించారు. బహుమతుల ప్రదానోత్సవానికి ముందు కలెక్టర్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ రోగులకు అందుతున్న చికిత్స విధానాలను వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వ్యసనాల నుంచి బయటపడి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీలత, ఎస్సై సందీప్, వైద్యులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

**గుడిహత్నూర్(సిరిన్యూస్):** వేసవి కాలంలో భూగర్భజలాలు తగ్గిపోవడంతో గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు గుడిహత్నూర్ గ్రామ సర్పంచ్ ఆడే శీల రాజేశ్వర్ తెలిపారు. గుడిహత్నూర్ పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు నీటి ఎద్దడి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రతి కాలనీలోని చేతి పంపులను మరమ్మత్తులు చేయిస్తున్నామని, పాడైపోయిన చోట కొత్త పంపులను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా సిబ్బందితో కలిసి కాలనీలను నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన సూచనలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.



# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**నేరడిగొండ(సిరిన్యూస్):** సమాజానికి శాపంగా మారిన బాల్య వివాహాలను అరికట్టడం ప్రతిఒక్కరి బాధ్యత అని, వాటిని ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని వడూర్ గ్రామ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్ అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో బాల్య వివాహాల నిరోధక కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం ద్వారా ఆడపిల్లల ఆరోగ్యం దెబ్బతిని వారి భవిష్యత్తు అంధకారమవుతుందని తెలిపారు. గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహాల ప్రయత్నాలు జరిగితే వెంటనే కమిటీ సభ్యులకు, అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఎండి సద్దాం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాలూరి గోవర్ధన్ రెడ్డికి సన్మానం



**ఆదిలాబాద్(సిరిన్యూస్):** ఆదిలాబాద్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగి బీడి చారీలను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలూరి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆదిలాబాద్ జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రైల్వే ట్రాక్‌ల వద్ద ఉన్న లెవెల్ క్రాసింగ్ గేట్లను తొలగించి, వాటి స్థానంలో అండర్ బ్రిడ్జిలు, ఓవర్ బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలో నిర్మించనున్న రైల్వే అండర్, ఓవర్ బ్రిడ్జిలకు కేంద్ర ప్రభుత్వం రియంబర్స్మెంట్ పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. అలాగే మహారాష్ట్ర ముత్ఖేడ్ నుంచి పిప్పల్‌కోటి వరకు 180 కిలో మీటర్ల ఎలక్ట్రిక్ రైల్వే లైన్ పూర్తయిందని తెలిపారు. ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో జిల్లా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని, పబ్లిక్ సర్వీస్, డిఫెన్స్ అవసరాలకు ఉపయోగపడేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్. రావు, రామచందర్, పోచ్చయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన ఆడే గజేందర్



**ఆదిలాబాద్(సిరిన్యూస్):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మినీ తానిషా గార్డెన్స్‌లో శనివారం టీచర్ జాదవ్ గోవింద్ రావు కుమారుడు జాదవ్ అనూప్ నాయక్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు కుర్మ మహేందర్, బోథ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, సద్దాం తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో ఉచిత సేవల గురించి తెలుసా..?

పెట్రోల్ బంక్.. ఇదంటే తెలియని వారే ఉండరు. మనలో చాలామంది తరచూ వాహనాల్లో పెట్రోల్, డీజిల్ కొట్టించుకునేందుకు పెట్రోల్ బంకులకు వెళ్తుంటాం. అయితే, పెట్రోల్ బంకుల్లో కేవలం పెట్రోల్, డీజిల్ మాత్రమే కాదు.. వినియోగదారులకు చాలా సేవలు అందుబాటులో ఉంటాయి. కానీ వాటి గురించి అవగాహన లేకపోవటంతో యాజమాన్యాలు కూడా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నాయి. బంకుల్లో పెట్రోల్, డీజిల్ కొట్టించినా, లేకపోయినా ఈ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు. మరీ ఆ సౌకర్యాలేంటో..? తెలుసుకుందాం.





**వాష్ రూమ్స్**
పెట్రోల్ బంకుల్లో ప్రజలకు వాష్‌రూమ్ సౌకర్యాలు ఉచితంగా లభిస్తాయి. ఎవరైనా ఈ వాష్‌రూమ్‌ని ఉపయోగించవచ్చు. దీని కోసం ఎవరైనా డబ్బులు అడిగితే షిఫ్ట్ మేనేజర్‌కి నివేదించవచ్చు.

**వాహనాలకు ఉచిత గాలి**
కారు లేదా బైక్ టైర్లలో పెట్రోల్ బంకులో ఉచితంగా గాలి నింపుకోవచ్చు. ఇందుకోసం పెట్రోల్ బంకులో ఎలక్ట్రానిక్ ఇన్‌ఫ్లేటర్‌ను ఏర్పాటు చేశారు. ఇందుకోసం ఒక ఉద్యోగిని నియమిస్తారు. కానీ మీరు నైట్రోజన్ గాలితో నింపాలనుకుంటే, మీరు దాని కోసం కొంత డబ్బు చెల్లించాలి. అయితే కొన్ని బంకుల్లో ఈ సదుపాయం కూడా ఉచితం.

**ఫోన్ సౌకర్యం**
అత్యవసర పరిస్థితుల్లో పెట్రోల్ స్టేషన్ నుండి ఉచిత కాల్ చేయవచ్చు. బంక్ యజమాని ఈ సౌకర్యం కల్పించాలి.

**నాణ్యత ప్రమాణాల తనిఖీ**
బంకులోని పెట్రోల్, డీజిల్ నాణ్యతపై అనుమానం కలిగితే అక్కడే చెక్ చేసుకోవచ్చు. ఇందుకు కావాల్సిన పరికరాలు, ఫిల్టర్ కాగితాలు కూడా బంకు సిబ్బందే ఇవ్వాలి. దీనితో పాటు పెట్రోల్, డీజిల్ తక్కువ పరిమాణంలో


**తాగునీరు**
దూర ప్రాంతాలకు వెళ్లినప్పుడు చాలా ప్రాంతాల్లో నీటి సౌకర్యం లభించదు. పెట్రోల్ బంకుల్లో తాగునీరు ఉచితంగా లభిస్తుంది. దీని కోసం వాటర్ కూలర్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ నీటిని ఉచితంగా తాగవచ్చు.




**ఫిర్యాదు బాక్స్**
పెట్రోల్ బంకుకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చు. అందుకోసం ఫిర్యాదు బాక్స్ అందుబాటులో ఉంచాలి. వినియోగదారులు ఫిర్యాదు, సలహాలు, సూచనలు రాసి ఆ పెట్టెలో వేయొచ్చు. పెట్రోల్ పంప్ ఓనర్లు ఈ సేవలను ఉచితంగా అందించడం తప్పనిసరి. కాబట్టి ఎప్పుడైనా పెట్రోల్ పంప్‌కు వెళ్లినప్పుడు ఈ సౌకర్యాలను ఫ్రీగా ఉపయోగించుకోండి

**ప్రథమ చికిత్స కిట్**
వాహనంలో ఇంధనం నింపుతున్నప్పుడు వాహనంలో మంటలు చెలరేగితే, బంక్‌లోని అగ్నిమాపక యంత్రాన్ని ఉపయోగించవచ్చు. ఈ వస్తువు కోసం ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రతి పెట్రోల్ బంక్‌లో ప్రథమ చికిత్స కిట్ సౌకర్యం ఉంటుంది. ఈ సదుపాయాన్ని ఎప్పుడైనా పొందవచ్చు. ఇందులో అవసరమైన మందులు, బ్యాండేజీలు ఉంటాయి. కానీ దానిని ఉపయోగించే ముందు, దాని గడువు తేదీ దాటిపోలేదని తనిఖీ చేయడం



# చికెన్ పాక్స్ లక్షణాలు చికిత్స ఇదే..

వేసవి కాలం మొదలైదంటే చాలా రకాల అనారోగ్య సమస్యలు చుట్టు ముడతాయి. వాటిల్లో ఒకటి చికెన్ ఫాక్స్. దీన్నే అమ్మవారు అని కూడా పిలుస్తారు. ఒళ్లంతా ఎర్రని దద్దుర్లు వచ్చి నీరసంగా ఉంటుంది. ఈ చికెన్ పాక్స్ అనేది వరిసెల్లా జోస్టర్ వైరస్ ద్వారా వ్యాపిస్తుందని వైద్య నిపుణులు తెలిపారు. ఈ వైరస్ అనేది వేడి వాతావరణంలోనే ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. చికెన్ పాక్స్ అనేది అంటు వ్యాధి. ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి ఈజీగా సోకుతుంది. గాలి ద్వారా ఎక్కువగా ఎటాక్ చేస్తుంది. కాబట్టి ఈ వైరస్ సోకిన వ్యక్తుల్ని సపరేటుగా ఉంచాలి.

**చికెన్ పాక్స్ లక్షణాలు**
చికెన్‌పాక్స్ ప్రాణాంతక వ్యాధి కాదు. అయినప్పటికీ ఇది సంక్లిష్టతలను కలిగిస్తుంది. చికెన్‌పాక్స్ అనేది పిల్లలలో అత్యంత సాధారణ సంక్రమణం. అయితే ఇది పెద్దలలో చాలా ఇబ్బందులను కలిగిస్తోంది. తీవ్రమైన సందర్భాల్లో, బొబ్బలు నోరు, ముక్కు, కళ్ళు, జననేంద్రియాలకు విస్తరించవచ్చు. ఈ వైరస్ సోకితే ఒళ్లంతా నొప్పులగా ఉంటాయి. ఒక్కొక్కరికి జ్వరం, తలనొప్పి, వాంతింగ్ కూడా వస్తాయి. ఆకలి కూడా ఎక్కువగా అనిపిస్తుంది.

**ఇలా చేయకూడదు**
చికెన్‌పాక్స్‌తో బాధపడుతున్నప్పుడు, పొక్కులను తాకడం, గిల్లడం లేదా గోకడం వంటివి చేయకూడదు. దానివల్ల శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాప్తి చెందే అవకాశం ఉంది. యాంటీవైరల్ మందులు, లోషన్లు చికెన్‌పాక్స్ నుండి కోలుకోవడానికి సహాయపడవచ్చు. డాక్టర్ రోగి పరిస్థితి, లక్షణాలు, వయస్సు, ఇన్ఫెక్షన్ పరిధి, చికిత్స సమయాన్ని బట్టి యాంటీ వైరల్ మందులను సూచించవచ్చు.

**చికెన్ పాక్స్‌కు చికిత్స**
గ్రామాల్లో ఇప్పటికీ కొన్ని మూఢ నమ్మకాలు పోలేదు. చికెన్ పాక్స్‌ని అమ్మవారిగా భావిస్తారు. దీంతో వైద్య చికిత్స అందించరు. చికెన్ పాక్స్ వచ్చిన వ్యక్తిని సపరేటు గదిలో ఉంచాలి. శుభ్రమైన గాలి, వెలుతురు తగిలే విధంగా చూడాలి. పౌష్టికమైన ఆహారం అందించాలి. తుమ్ము, దగ్గు వచ్చినప్పుడు నోరు, ముక్కు మూసుకోవాలి. ఇది గాలి ద్వారా ఇతరులకు సోకుతుంది కాబట్టి జాగ్రత్తలు తీసుకోవాలి. స్వీయ చికిత్సలు తీసుకోవడం మానేసి వైద్యుల సలహాలు పాటించాలి.

**చికెన్ పాక్స్ డైట్**
రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి ,వేగంగా కోలుకోవడాన్ని ప్రోత్సహించడానికి పోషకమైన ఆహారం కీలకం. సరైన ఆహారాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, మంటను తగ్గించడానికి వైద్యం కోసం అవసరమైన పోషకాలను అందించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా ఏమి తిందామన్న మింగడంలో ఇబ్బందిని కలిగిస్తుంది. తద్వారా పోషకాహారం మాత్రమే కాకుండా సులభంగా తినగలిగే ఆహారాన్ని ఎంచుకోవడం అవసరం.

**హైడ్రేషన్ కీలకం**
చికెన్‌పాక్స్‌ను నిర్వహించడంలో అత్యంత కీలకమైన అంశాలలో ఒకటి హైడ్రేటెడ్‌గా ఉండటం. జ్వరం, చెమటలు నిర్జలీకరణానికి దారితీయవచ్చు. ఇది లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తుంది. రికవరీని నెమ్మదిస్తుంది. నీరు, హెర్బల్ టీలు, క్లియర్ బ్రోత్‌లు వంటి ద్రవాలను పుష్కలంగా తాగడం వల్ల శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడానికి టాక్సిన్‌స్‌ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. క్రమం తప్పకుండా నీరు త్రాగాలి. కొబ్బరి నీరు వంటి ఎలక్ట్రోలైట్ అధికంగా ఉండే పానీయాలను ఎంచుకోవాలి. చక్కెర పానీయాలు , కెఫిన్‌లను నివారించండి. ఎందుకంటే అవి నిర్జలీకరణానికి దారితీస్తాయి. వైరస్‌ను బయటకు పంపడానికి వదులుగా ఉన్న బట్టలు ధరించాలి, చల్లని నీటితో స్నానం చేయాలి





Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.